
ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రత మంగళవారం గరిష్ఠం : 37.0 కనిష్ఠం : 23.0

ANDHRAJYOTHY



అనంతపురం

జిల్లా వార్తలు

బుధవారం 26 మార్చి 2025



అనంతపురంలోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన 'ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్' లక్కీడ్రా కార్యక్రమంలో ప్రథమ బహుమతి కూపన్ తీస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, చిత్రంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, అనంతరాముడు తదితరులు

విశ్వసనీయతకు మారుపేరు ఆంధ్రజ్యోతి

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి

అట్టహాసంగా ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా

ఉమ్మడి జిల్లా, కర్ణాటకలో 128 మంది విజేతల ఎంపిక

అనంతపురం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): విశ్వసనీయతకు మారుపేరు ఆంధ్రజ్యోతి దినపత్రిక అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అన్నారు. 'మా అక్షరం... మీ ఆయుధం' నినాదంతో రెండు దశాబ్దాల క్రితం పునః ప్రారంభమైన ఆంధ్రజ్యోతి.. ప్రజా సమస్యల పరిష్కార గొంతుకగా మారిందని అన్నారు. ఆంధ్రజ్యోతి అనంతపురం యూనిట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన 'ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్' లక్కీ డ్రా కార్యక్రమంలో అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ అనంతరాముడుతో కలిసి ముఖ్య అతిథులుగా వారు పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా, కర్ణాటక నుంచి వచ్చిన 12,500కు పైగా కూపన్ల నుంచి వారు విజేతలను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, 125 కన్సొలేషన్ బహుమతుల విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతి కూపన్‌ను పరిటాల సునీత, రెండో బహుమతి కూపన్‌ను పల్లె సింధూరా రెడ్డి, మూడో బహుమతి కూపన్‌ను అనంతరాముడు తీశారు. విజేతలకు వారు స్వయంగా ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. పునఃప్రారంభం నుంచి పాఠకులకు సంచలన వార్తలే కాకుండా సామాజిక అంశాలను చేరవేయడంలో ఆంధ్రజ్యోతి ముందుందని

(తరువాయి 7లో)

ప్రథమ బహుమతి (బైక్): టి. స్వప్న, కదిరి
ద్వితీయ బహుమతి(ఫ్రిడ్జ్): పి. మహబూబ్ పీరా, కణేకల్లు
తృతీయ బహుమతి(టీవీ): ఆర్. మహాలక్ష్మి, ధర్మవరం



ద్వితీయ బహుమతి కూపన్ తీస్తున్న సింధూరారెడ్డి



తృతీయ బహుమతి కూపన్ తీస్తున్న అనంతరాముడు

డుమ్మా డాక్టర్లు..!

ఓపీలు, వైద్యం గాలికి..

మెమోలు, షోకాజ్‌లు ఇస్తున్నా.. డోంట్ కేర్..

అధికారుల పర్యవేక్షణ ఉత్తదే..

పేద రోగులకు తప్పని ప్రాణసంకటం

పెద్దాస్పత్రిలో మారని తీరు.. హాజరు వేసి.. వెళ్లిపోతున్న సీనియర్ వైద్యులు



ఇది అనంతపురం జిల్లా సర్వజనాస్పత్రిలోని మూడో నంబరు ఓపీలోని పురుషుల మెడిసిన్ విభాగంలోని సీనియర్ డాక్టరు ఉండాల్సిన కుర్చీ. శనివారం ఉదయం 10.34 గంటలైనా ఆ పెద్ద డాక్టరు రాలేదు. దీంతో ఆ కుర్చీ ఖాళీగా కనిపించింది. ఆ రూమ్‌లో ఫ్యాన్ మాత్రం తిరుగుతోంది.



ఇది జనరల్ మెడిసిన్ పురుషుల విభాగంలోని మరో ఓపీ గది. ఇక్కడ కూడా పెద్ద డాక్టరుతోపాటు పీజీలు.. రోగులకు వైద్యసేవలు అందించాల్సి ఉంటుంది. పెద్ద డాక్టరు కనిపించలేదు. పీజీలు, హౌస్ సర్జన్లు మాత్రమే రోగులకు చికిత్సలు అందిస్తూ కనిపించారు.



ఇది పురుషుల ఆర్థో విభాగం. ఉదయం 10.39 గంటల సమయంలో అక్కడ పెద్ద డాక్టరు కనిపించలేదు. ఇద్దరు జూనియర్ డాక్టర్లు.. రోగులకు చికిత్సలు అందిస్తూ కనిపించారు.



మోటారు బైక్‌లో వెళ్తున్నది ఆర్థో సీనియర్ డాక్టరు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపీతోపాటు ఆర్థో ఇన్‌పేషెంట్లకు వైద్యసేవలు అందించాల్సి ఉంటుంది. శనివారం ఉదయం 10.26 గంటల సమయంలో తన బైక్‌పై ఆస్పత్రి నుంచి ఇంటికి వెళ్లిపోతూ కనిపించారు.



ఎర్రకారులో ఓ సీనియర్ ఆర్థో డాక్టరు ఉన్నారు. ఈయన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆస్పత్రిలో ఉంటూ సేవలు అందించాలి. సారు శనివారం ఉదయం 10.29 గంటల సమయంలో ఫోన్‌లో మాట్లాడుకుంటూ బయటకు వచ్చి, కారు స్టార్ట్ చేసుకుని బయటకు వెళ్లిపోవడం కనిపించింది.

అనంతపురం టౌన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): జిల్లా ఆస్పత్రిలో సీనియర్ వైద్యుల తీరులో మార్పురాలేదు. అలా వచ్చి.. హాజరు వేసి.. వెళ్లిపోతున్నారు. ఓపీలకు వెళ్లరు. వార్డుల్లో ఉండరు. వారి కుర్చీలు ఎప్పుడూ ఖాళీగానే ఉంటాయి. జూనియర్ వైద్యులు, పీజీలు.. రోగులకు వైద్యం చేస్తున్నారు. సీనియర్ వైద్యులు డుమ్మా కొడుతుండడంతో పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందట్లేదన్న వాదన ఉంది. విషమ పరిస్థితుల్లో ఆస్పత్రికి వస్తే.. ప్రాణాలు గాలిలో కలిసిపోవాల్సిందే. పేదల ప్రాణాలే కదా.. పోతే పోనీలే అన్నట్లుగా సీనియర్ వైద్యులు హాజరు వేసి.. వెళ్లిపోతున్నారు. సొంత ఆస్పత్రుల్లో ఎంచక్కా వైద్యం చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. డుమ్మాలను ప్రభుత్వం, ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నా.. మెమోలు, షోకాజ్ నోటీసులు ఇస్తున్నా ఖాతరు చేయట్లేదు. ఈ తంతు పబ్లిక్‌గానే సాగుతున్నా.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈనెల 22వ తేదీన శనివారం ఉదయం ఆస్పత్రిలో సీనియర్ వైద్యుల డుమ్మా వ్యవహారాలు బయటపడ్డాయి.

అలా వచ్చి.. ఇలా వెళ్లిపోతున్నారు..

కొందరు సీనియర్ డాక్టర్లు బరితెగించి వ్యవహరిస్తున్నారన్న విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఆస్పత్రికే చెడ్డపేరు తెస్తున్నారు. నిబంధనల మేరకు ఉదయం 9 గంటలకు వచ్చి బయోమెట్రిక్ హాజరు వేసి, సాయంత్రం 4 గంటల వరకు ఇక్కడే డ్యూటీలో ఉండాలి. పెద్దాస్పత్రిలో పదుల సంఖ్యలో సీనియర్ డాక్టర్లు పేదరోగులకు వైద్యం అందించడం కన్నా.. సొంత ఆస్పత్రుల్లో వైద్యం అందించి డబ్బు సంపాదించుకోవడానికే ప్రాధాన్యమిస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి,అందుకే అలా వచ్చి.. బయోమెట్రిక్ హాజరు వేసి.. జూనియర్లపై వదిలేసి ఇలా వెళ్లిపోతున్నారు. అలాంటి దృశ్యాలు నిత్యకృత్యమయ్యాయి. గతంకన్నా ఇప్పుడు జిల్లా ఆస్పత్రిలో వసతులు, డాక్టర్లు, సిబ్బంది పెరిగినా రోగులకు మెరుగైన వైద్యసేవలు అందడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పర్యవేక్షణ ఉత్తదేనా..?

గతేడాది నూతన ప్రభుత్వం కొలువుదీరాక ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది పనితీరు, రోగులకు అందుతున్న వైద్యసేవలపై ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఆస్పత్రికి వచ్చి వైద్యం చేయించుకున్న వారికి సీఎం ఐఆర్‌వీఎస్ ద్వారా ఫోన్ చేసి, ఆస్పత్రిలో డాక్టర్లు మంచిగా వైద్యం అందించారా, మర్యాదగా మాట్లాడారా, మందులు ఇచ్చారా, డాక్టర్లు, సిబ్బంది డ్యూటీలో ఉంటున్నారా అని ఆరాతీస్తోంది. ఆ అభిప్రాయాల మేరకు అనంత ఆస్పత్రిపై ఎక్కువ మంది రోగులు నెగిటివ్‌గా చెప్పారని తెలిసింది. ఇదే విషయం కలెక్టర్, ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సమావేశాల్లో చెబుతూ వచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి ప్రత్యేక నిఘా చర్యలు తీసుకున్నారు. రోజులో మూడుసార్లు తనిఖీలు చేస్తున్నారు. డ్యూటీ సమయంలో లేని డాక్టర్లకు మోమోలు, షోకాజ్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే 8 మందికి మోమోలు జారీ చేశారు. అక్కడ డాక్టర్లు లేరంటే ఆ విభాగాధిపతి బాధ్యత వహించాల్సిందేనని మెమోలు ఇస్తున్నారు. ఆస్పత్రిలో 140 వరకు సీసీ కెమెరాలు ఉన్నాయంటున్నారు. ఇంత నిఘా ఉంటున్నా, తనిఖీలు చేస్తున్నా, ఉన్నతాధికారులు చెబుతున్నా ఆస్పత్రిలో సీనియర్ డాక్టర్లతోపాటు పలువురు సిబ్బంది డ్యూటీలకు డుమ్మాకొడుతుండడం శోచనీయం. మెమోలు, షోకాజ్‌లు ఇస్తున్నా ఖాతరు చేయట్లేదు.

పేదల ఆశలపై నీళ్లు

పేద రోగులకు పెద్ద దిక్కు జిల్లా పెద్దాసుపత్రి. ఇక్కడ పెద్దపెద్ద డాక్టర్లు ఉంటారని జిల్లా నలుమూలల నుంచి చిన్నాపెద్ద రోగాలకు సైతం అనేక వ్యయప్రయాసాలు పడి పెద్దాస్పత్రికి రోగులు వస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారమే రోజుకు సగటున 2వేల మందికిపైగానే ఆస్పత్రికి ఓపీ సేవలకు వచ్చి వైద్యం పొందుతున్నారు. 1200 మంది వరకు ఇన్‌పేషెంట్లు ఆయా వార్డుల్లో అడ్మిషన్ పొంది, చికిత్స తీసుకుంటున్నారు. పేద రోగుల ఆశలపై పెద్ద డాక్టర్లు నీళ్ల చల్లుతున్నారు. సీనియర్ డాక్టర్లు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపీలో ఉండాలి. వచ్చిన రోగులను పరీక్షించి, అవసరమైన వైద్యసేవలు అందించాలి. పెద్దాస్పత్రిలో కొందరు పెద్ద డాక్టర్లు ఓపీలకు పక్కాగా డుమ్మా కొడుతున్నారు. దీంతో పీజీలు, హౌస్‌సర్జన్లే.. రోగులకు దిక్కుగా మారిపోయారు.ఆశతో వచ్చిన పేదరోగులకు అరకొరగా వైద్యం అందుతోంది.

కలెక్టర్, డీఎంఈకి ఫిర్యాదు చేస్తున్నాం



డాక్టర్లు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలి. సీనియర్ డాక్టర్లు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు ఓపీలో ఉంటూ వైద్యం అందించాలి. ఈ విషయం పదేపదే చెబుతున్నాం. పైగా తనిఖీలు చేస్తున్నాం. డ్యూటీలో లేకపోతే డాక్టర్లకు మెమోలు ఇచ్చాం. హెచ్‌ఓడీలు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించాం. ఇంకా డ్యూటీకి డుమ్మా కొడితే అలాంటి వారిపై రాతపూర్వకంగా కలెక్టర్, డీఎంఈకి ఫిర్యాదు చేస్తాం. అక్కడి నుంచి వచ్చే ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. డుమ్మా డాక్టర్లను ఉపేక్షించేది లేదు.

-డాక్టర్ వెంకటేశ్వరరావు,
సూపరింటెండెంట్, జిల్లా ఆస్పత్రి

అనంతకు ముఖ్యమంత్రి ప్రశంస





సదస్సులో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్, పక్కన వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పాల్గొన్న కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం టౌన్, మార్చి25(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు.. అనంత జిల్లా వ్యవసాయ రంగంపై ప్రశంసలు కురిపించారు. అమరావతిలో కలెక్టర్ల సదస్సులో భాగంగా తొలిరోజు మంగళవారం సీఎం అనేక అంశాలపై వివరిస్తూ లక్ష్యాలను నిర్దేశించారు. వ్యవసాయ రంగం గురించి మాట్లాడుతూ.. అనంత అంటే కరువు జిల్లాగా అనుకునేవారమనీ, ప్రస్తుతం ఉద్యాన పంటల సాగుతో రైతులు ఆదాయం పొందుతున్నారన్నారు. రాష్ట్రంలో ఐదో ఆర్థికవ్యవస్థగా అనంత ఉద్యానం మారిందని కొనియాడారు. సీమలో ఉద్యాన పంటల సాగుకు మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. డెల్టా కన్నా అక్కడ మంచి ఆదాయం వస్తుందన్నారు. ఉద్యాన పంటల సాగు దిశగా సీమప్రాంత రైతులను ప్రోత్సహించాలని సీఎం చంద్రబాబునాయుడు.. కలెక్టర్ల సదస్సులో సూచించారు. రెండోరోజు బుధవారం జిల్లాలో పథకాల అమలు, ప్రగతి గురించి సీఎం.. కలెక్టర్ ద్వారా తెలుసుకోనున్నారని తెలిసింది.

సీఎంఓ స్ఫూర్తిగా కలెక్టరేట్ పనిచేయాలి

రాష్ట్రస్థాయిలో ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) పనిచేస్తోందనీ, అదే స్ఫూర్తితో జిల్లాస్థాయిలో కలెక్టరేట్ పనిచేయాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబునాయుడు పీపుల్ ఫస్ట్ అనే నినాదంతో పాలన సాగిస్తున్నారన్నారు. అదే స్ఫూర్తితో ప్రజాసమస్యలు తక్షణమే పరిష్కరించడానికి అనుగుణంగా శక్తివంతమైన మెకానిజంతో కలెక్టర్లు పనిచేసేందుకు నూతన పార్మాట్లను రూపొందించారన్నారు. అందుకు అనుగుణంగా అనంత జిల్లా కలెక్టర్ కూడా పనిచేయాలని మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు.

13 గ్రామాల్లో వ్యవసాయ బోర్లు వేయడంపై నిషేధం

భూగర్భజల శాఖ డీడీ తిప్పేస్వామి

అనంతపురం అర్బన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 13 గ్రామాల్లో వ్యవసాయ బోర్లు వేయడంపై ప్రభుత్వం నిషేధం విధించినట్లు భూగర్భజల శాఖ డీడీ తిప్పేస్వామి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పుట్లూరు మండలం కోమటికుంట్ల, మడుగుపల్లి, తాడిపత్రి మండలం బోడాయిపల్లి, బొందలదిన్నె, హుసేనాపురం, సజ్జలదిన్నె, తాడిపత్రి రూరల్ ప్రాంతం, యల్లనూరు మండలం ఆరవేడు, బొప్పేపల్లి, మేడుకుర్తి, పెద్దమల్లేపల్లి, తిరుమలాపురం, వేములపల్లి గ్రామాల్లో వ్యవసాయ బోర్లు వేయకూడదన్నారు. ఏటా అన్ని గ్రామాల్లో నీటి లభ్యత ఎంత ఉంది..? ఎంత నీరు వినియోగం అవుతుందన్న అంశాలపై పరిశీలన చేస్తారన్నారు. ఈ 13 గ్రామాల్లో భూగర్భజలాల నిల్వ కంటే వినియోగం అధికమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఆయా గ్రామాల్లో వ్యవసాయ బోర్లు వేయకూడదని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

ఇన్‌చార్జి కలెక్టర్ శివనారాయణ శర్మ

అనంతపురం టౌన్, మార్చి25(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఇన్‌చార్జి కలెక్టర్ శివనారాయణశర్మ ఆదేశించారు. అధికారులతో ఆయన మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో రెవెన్యూ సమస్యలు పెండింగ్‌లో ఉండకూడదన్నారు. రైల్వే, రహదారుల పనులకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. రీసర్వే పక్కాగా నిర్వహించాలన్నారు. సమస్యలు తలెత్తితే అక్కడికక్కడే పరిష్కారం చూపాలని ఆయన ఆదేశించారు.

రూ.124.72 కోట్ల పింఛన్ నిధులు మంజూరు

అనంతపురం క్లాక్‌టవర్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ సొమ్ము రూ.124.72 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఒకటో తేదీన సచివాలయ సిబ్బంది.. పింఛన్‌దారులకు ఇంటి వద్దకే అందజేయనున్నారు. 2,81,588 మంది లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము మంజూరైంది. ఈనెల 31న బ్యాంకుల నుంచి పింఛన్ సొమ్మును సిబ్బంది డ్రా చేసుకుని, 1వ తేదీన ఉదయం 6గంటల నుంచి లబ్ధిదారుల ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలని డీఆర్‌డీఏ-వెలుగు పీడీ ఈశ్వరయ్య తెలిపారు. మొదటి రోజే పింఛన్ పంపిణీ పూర్తి చేస్తారన్నారు. సాంకేతిక ఇతరత్రా కారణాలతో తొలిరోజు తీసుకోని వారికి మరుసటి రోజు పింఛన్ పంపిణీ పూర్తి చేస్తారని పీడీ వివరించారు.

పసిపాపను కాటేసిన నిర్లక్ష్యం

తెగిపడిపోయిన స్టే వైరును తాకి మృతి



అభినశ్రీ మృతదేహం

కళ్యాణదుర్గం రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యానికి పసిపాప బలైపోయింది. మండలంలోని కొత్తూరు గ్రామంలో మంగళవారం విద్యుదాఘాతంతో చిన్నారి అభినశ్రీ (6) మరణించింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొత్తూరుకు చెందిన ఈరన్న, రేణుకమ్మ దంపతులకు కుమారుడు, కుమార్తె అభినశ్రీ సంతానం. వారి ఇంటి సమీపంలోని గృహానికి విద్యుత్ సరఫరా చేసే స్టే వైరు తెగి, కిందపడిపోయింది. దీనిపై విద్యుత్ శాఖ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు చెబుతున్నారు. నాలుగు రోజులుగా వైరు ప్రమాదకరంగా అలానే ఉంది. ఆ వైరులో విద్యుత్ సరఫరా అవుతుండేది. ఈ నేపథ్యంలో అభినశ్రీ ఆడుకుంటూ వెళ్లి ఆ వైరును తాకింది. విద్యుత్ షాక్ తగిలి, పడిపోయింది. గమనించిన తల్లిదండ్రులు కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యంతోనే తమ కూతురు మరణించిందంటూ బోరున విలపించారు. విద్యుత్ శాఖ సిబ్బంది సకాలంలో స్పందించి, మరమ్మతులు చేసి ఉండుంటే ప్రమాదం జరిగేది కాదనీ, తమ బిడ్డ చనిపోయేది కాదంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ప్రమాదంపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.33 (బుధవారం సాయంత్రం)
సెహరీ : 5.03 (గురువారం ఉదయం)

ఏటీఎంల దగ్ధం

షార్ట్ సర్క్యూటే కారణం.. రెండు బైక్‌లు కూడా బుగ్గి

రాయదుర్గం, మార్చి25(ఆంధ్రజ్యోతి): స్థానిక బళ్లారి రోడ్డులోని ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రంలో మంగళవారం తెల్లవారుజామున విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. రెండు ఏటీఎం మిషన్లు దగ్ధమయ్యాయి. ఏటీఎం కేంద్రం పక్కనే పార్కింగ్ చేసిన రెండు బైక్‌లు కూడా కాలిపోయాయి. బళ్లారిరోడ్డులోని నీలకంఠేశ్వర స్వామి దేవాలయం ఎదురుగా ఎస్‌బీఐ ఏటీఎం ఉంది. అందులో రెండు ఏటీఎం మిషన్లు ఉన్నాయి. ఏసీలు కూడా ఏర్పాటు చేశారు. కాంప్లెక్స్‌లోని పైభాగంలో అద్దెకు ఉండేవారు ఏటీఎం పక్కనే రెండు బైక్‌లను పార్కింగ్ చేశారు. మరికొన్ని వాహనాలను కొంచెం దూరంలో పార్కింగ్ చేశారు. మంగళవారం తెల్లవారుజామున ఏటీఎం కేంద్రంలో చిన్నపాటి మంటలు చెలరేగాయి. ఏసీల్లోని గ్యాస్ పేలడంతో మంటలు పెద్దఎత్తున ఎగసిపడ్డాయి. పక్కనే నిద్రిస్తున్న వారు గమనించి, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఆ పాటికే ఏటీఎం మిషన్లు, పక్కనే పార్కింగ్ చేసిన బైక్‌లు బూడిదయ్యాయి. ఏటీఎం కేంద్రం పక్కనే ఉన్న దుకాణానికి సంబంధించిన కొంత మేర సామగ్రి కూడా కాలిపోయింది. మంటలు విస్తరిస్తుండడంతో పక్కన దుకాణాలు ఖాళీ చేశారు. మంటలు ఎగసిపడడంతో ఏటీఎం కేంద్రంపైన ఉన్న విద్యుత్ మెయిన్ లైన్ కూడా కాలిపోయి, తెగిపడింది. మంటలను ఫైర్ సిబ్బంది గంటపాటు శ్రమించి అదుపులోకి తీసుకొచ్చారు. ఆ పాటికే పూర్తిగా మిషన్లతోపాటు ద్విచక్రవాహనాలు కాలిపోయాయి. సీఐ జయనాయక్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఎస్‌బీఐ ఇంజినీరింగ్ అధికారులు కాలిపోయిన మిషన్లను పరిశీలించారు. అందులో ఉంచిన నగదు పూర్తిగా జామ్ కావడంతో తీయలేకపోయారు. నగదు కాలిపోవడంపై స్పష్టత లేదు. ప్రత్యేక బృందాలు బుధవారం వచ్చి ఏటీఎం మిషన్లను తెరుస్తారనీ, అప్పటి వరకు నగదుకు సంబంధించి పూర్తి సమాచారం తెలియదని బ్యాంకు మేనేజర్ మృత్యుంజయ తెలిపారు.





మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది, కాలిపోయిన ఏటీఎంలు


ఇంటర్వ్యూలో మాట్లాడుతున్న ఏసీ, డీఈఓ

ప్రశ్నాపత్రం బయటకొస్తే.. సిబ్బందిపై వేటే

పదో తరగతి పరీక్షల సందర్భంగా ప్రశ్నాపత్రం బయటకు వస్తే సిబ్బందిపై వేటు తప్పదని జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్‌బాబు, పరీక్షల విభాగ అసిస్టెంట్ కమిషనర్ (ఏసీ) గోవింద్ నాయక్ తెలిపారు. సస్పెండ్ చేయడంతోపాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో పదో తరగతి పరీక్షలు, మూల్యాంకనానికి తీసుకుంటున్న చర్యలపై డీఈఓ, ఏసీతో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూ..

ప్రశ్న: పదో తరగతి ప్రశ్నాపత్రం లీక్ కాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు?

జవాబు: జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రశ్నాపత్రం లీక్ అయినా... ప్రశ్నలు రాసి బయటకు పంపినా.. చర్యలు తీవ్రంగా ఉంటాయి. ఏ చిన్న తప్పు జరిగినా సస్పెండ్ చేయడంతోపాటు వెంటనే చర్యలు తీసుకుంటాం. బాధ్యులను ఉద్యోగం ఉంచి తొలగించేంత కఠిన చర్యలు ఉంటాయి. సీఎస్‌లు, డిపార్టుమెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లు జాగ్రత్తగా ఉండాలి.

ప్రశ్న: టెన్త్ మూల్యాంకనం ఎప్పుడు మొదలవుతుంది...?

డీఈఓ, ఏసీ: పదో తరగతి పేపర్ల మూల్యాంకనం ఏప్రిల్ 3వ తేదీ ప్రారంభమవుతుంది. 9వ తేదీ వరకూ కొనసాగుతుంది.

ప్రశ్న: మూల్యాంకనానికి జిల్లాకు ఎన్ని పేపర్లు రావచ్చు,

సీఎస్, డీఓ, ఇన్విజిలేటర్లు ఇంటికే..

డీఈఓ, ఏసీ హెచ్చరిక

ఇప్పటికే ఎన్ని వచ్చాయి?

జవాబు: ఇతర జిల్లాల నుంచి అన్ని పేపర్లు కలిపి 1.50 లక్షల నుంచి 2 లక్షల వరకూ వచ్చే ఆస్కారం ఉంటుంది. ఇప్పటికే మూడు సబ్జెక్టుల పేపర్లు వచ్చాయి. వచ్చే నెల 3వ తేదీలోగా అన్ని పేపర్లు వస్తాయి. వాటిని పటిష్టమైన పోలీసుల బందోబస్తు నడుమ భద్రపరుస్తాం.

ఇంటర్వ్యూ
interview

ప్రశ్న: స్పాట్‌కు ఎంత మంది చీఫ్, అసిస్టెంట్ ఎగ్జామినర్లు అవసరం..?

జవాబు: స్పాట్ విధుల నియామక ప్రక్రియ మొదలైంది. రెండు రోజుల్లో పూర్తి చేస్తాం. చీఫ్ ఎగ్జామినర్లు(సీఈ) 150మంది, అసిస్టెంట్ ఎగ్జామినర్లు 700 మంది, స్పెషల్ అసిస్టెంట్లు 220 మంది అవసరం. స్పెషల్ అసిస్టెంట్ల వివరాలు పంపాలని ఎంఈఓలను ఆదేశించాం. ప్రతి మండలం నుంచి సుమారు 10 మంది ఎస్‌జీటీల వివరాలను ఫార్మాట్‌లో పంపాలని సూచించాం.

ప్రశ్న: ప్రత్యేక అవసరాలున్న టీచర్లకు మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు అడుగుతున్నారు. మీరేమంటారు..?

జవాబు: దివ్యాంగ, చైల్డ్ కేర్, మెడికల్ లీవ్ తీసుకున్న, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న టీచర్లను స్పాట్ డ్యూటీకి మినహాయిస్తున్నాం. టెక్నికల్ సమస్యలతో ఆర్డర్ వస్తే... వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే... మినహాయిస్తాం. 60 ఏళ్ల అంతకుపైబడిన వయసున్న టీచర్లు విల్లింగ్ ఉందని ఇస్తేనే స్పాట్ విధులకు నియమిస్తాం.


పది పరీక్షల క్యాంపు కార్యాలయం

- ఆంధ్రజ్యోతి, అనంతపురం విద్య

జిల్లేడుపూలే జీవనాధారం

హారాలు కూర్చి విక్రయిస్తున్న 'పురం'వాసి

నెలకు రూ.30వేలకు పైగా ఆదాయం

జిల్లేడు చెట్టు అన్నా, దాని ఆకులన్నా ఓ రకమైన వాసన వస్తాయని, దాని నుంచి వచ్చే పాలు ప్రమాదకరమని చాలా మంది వాటికి దూరంగా ఉంటారు. అయితే శివ పూజకు ఎంతో శ్రేష్ఠమైన జిల్లేడు పూలతో హిందూపురానికి చెందిన అరుణ్‌కుమార్ అనే వ్యక్తి ఉపాధి పొందుతున్నాడు. ముగ్గురు పిల్లల చదువు, కుటుంబ పోషణ కష్టంగా మారిన సమయంలో జిల్లేడు పూల హారాలు విక్రయించడం ప్రారంభించాడు. దీని ద్వారా కుటుంబపోషణ చక్కగా సాగిపోతుండ టంతో గత 16 ఏళ్లుగా జిల్లేడు పూల హారాల విక్రయాన్నే ఉపాధిగా చేసుకుని సాగుతున్నాడు.

-ఆంధ్రజ్యోతి, మడకశిర రూరల్


సేకరించిన జిల్లేడు పూలు


జిల్లేడుపూలను కోస్తున్న అరుణ్‌కుమార్

పొలాలకు వెళ్లి...

మడకశిర, పావగడ, కళ్యాణదుర్గం, కర్ణాటక సరిహద్దు గ్రామాల్లో ఎక్కువగా జిల్లేడు చెట్లు ఉన్నాయి. పొలాల గట్లు, బీడు భూముల్లో ఏపుగా పెరుగుతాయి. నీటి ఎద్దడిని తట్టుకుని ఎదగడం వీటి ప్రత్యేకత. దీంతో హిందూపురానికి చెందిన అరుణ్‌కుమార్ జిల్లేడు పూల కోసం ఆయా ప్రాంతాలకు భార్యతో కలిసి వెళ్తుంటారు. ఉదయం 5 గంటలకే ద్విచక్రవాహనంలో ఆయా ప్రాంతాలకు వెళ్లి జిల్లేడు పూలను సేకరించి సాయంత్రం 4 గంటలకు ఇంటికి చేరుకుంటారు. రాత్రి సమయంలో ఇంటిల్లిపాది కలిసి ఈ పూలతో హారాలు తయారుచేస్తారు. ఇలా నెలకు రెండు సార్లు పూలు సేకరించి హారాలు తయారు చేస్తారు.

బెంగళూరు మార్కెట్‌కు తరలింపు

ఇంటిలో తయారు చేసిన జిల్లేడు పూల హారాలు నెలకు రెండు రోజులు సోమ, గురువారాల్లో బెంగళూరుకు వెళ్లి విక్రయిస్తున్నట్లు అరుణ్‌కుమార్ తెలిపారు. హిందూపురం నుంచి రాత్రి 2 గంట సమయంలో బస్సులో బయల్దేరితే ఉదయం 4.30 గంటలకు బెంగళూరులోని పూల మార్కెట్ చేరుకుంటారు. అక్కడ వాటిని విక్రయించి ఉదయం 10 గంటలకు మళ్లీ హిందూపురం వచ్చేస్తారు. ఒక హారం రూ.20లతో అమ్ముతున్నట్లు తెలిపారు. ఇలా నెలకు దాదాపు రూ.30 వేల నుంచి రూ.35వేల దాకా ఆదాయం వస్తున్నట్లు అరుణ్‌కుమార్ తెలిపారు. అంతులో ఖర్చులు పోను రూ.15 వేల నుంచి రూ.20 వేలు వరకు మిగులుతుందన్నారు. ఇలా ఏడాదిలో ఆరు నెలలపాటు ఉపాధి పొందుతూ జీవిస్తున్నట్లు తెలిపారు. మిగతా రోజుల్లో సాధారణ పూల హారాలు విక్రయిస్తున్నట్లు వెల్లడించారు.



విర బూసిన జిల్లేడు చెట్టు

విషమని తెలిసినా..



నాకు ఇద్దరు కుమార్తెలు ఇంటర్, డిగ్రీ చదువు చదువుతున్నారు. కుమారుడు పదో తరగతి చదువుతున్నాడు. పూలహారాల విక్రయం ద్వారా వచ్చిన సొమ్ముతోనే వారిని చదివిస్తున్నా. జిల్లేడు పూలు విషపూరితం. అందుకే పూలు కోసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటాం. చేతులకు గ్లౌజులు ధరిస్తాం. జిల్లేడు పాలు తగలకుండా కంటికి అద్దాలు పెట్టుకుంటాం. ఒకవేళ పాలు కంటిలో పడితే చూపు పోయే ప్రమాదం ఉంది. అందుకే తగు జాగ్రత్తలు తీసుకుంటాం. కోసిన పూలను ప్రత్యేక సంచిలో వేసుకుని, ఇంటికి తీసుకెళ్తాం. వాటిని హారాలు చేసి అమ్మేవరకు చాలా జాగ్రత్తలు పాటిస్తాం. జిల్లేడు పూల హారాలకు బెంగళూరులో మాత్రమే మార్కెట్ ఉండటంతో అక్కడికి తీసుకెళ్లి విక్రయిస్తున్నాం.

- అరుణ్‌కుమార్


జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయం



ఉపాధికి ఊతం

ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం.. నిరుద్యోగ యువతకు వరం

పుట్టపర్తి రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతకు ఊతమిచ్చేందుకు కేంద్రప్రభుత్వం ముందుకు వచ్చింది. గ్రామీణ, పట్టణప్రాంతాల్లో ఉపాధి, ఉద్యోగాలు లేక ఇబ్బందిపడుతున్న యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాన్ని అమలులోకి తెచ్చింది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచి, ప్రగతికి బాటలు వేయాలని సంకల్పించింది. గ్రామీణ, నగర ప్రాంతాల్లో సూక్ష్మ, చిన్న పరిశ్రమలు నెలకొల్పడానికి ఈ పథకం కింద వివిధ రకాల పరిశ్రమలు, సేవారంగాలకు రుణాలు మంజూరు చేయాలని సంకల్పించింది. పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఉత్సాహం చూపే యువతకు వివిధ రాయితీలు యూనిట్‌కు గరిష్టంగా రూ.50 లక్షల వరకు రుణాలు అందించనుంది. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటే మారుమూల గ్రామీణ ప్రాంతాలే కాక నగర ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఓ కల్పతరువుగా మారనుంది. ఈ పథకంపై జిల్లా పరిశ్రమలశాఖ విస్తృతంగా అవగాహన కల్పిస్తోంది. ఈ పథకం ద్వారా గ్రౌండింగ్ పనులు పూర్తిచేసుకున్న యూనిట్లకు 15 నుంచి 35 శాతం వరకు రాయితీ లభిస్తోంది. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, విశ్రాంత ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి వేర్వేరుగా రుణాలపై రాయితీ లభిస్తుంది.

ఇప్పటి వరకు అందిన దరఖాస్తులు : **411**

బ్యాంకులకు పంపినవి : **244**

రుణం పొందినవి : **123**

పరిశీలనలో ఉన్నవి : **14**

మంజూరైన సొమ్ము : రూ.**681.13**లక్షలు

అర్హతలు

- ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 18 సంవత్సరాల వయసు దాటినవారు అర్హులు.
- ఒక్కో పరిశ్రమ ఏర్పాటుకు రుణం రూ.50లక్షలు
- బ్యాంకు పూచీకత్తు తప్పనిసరిగా ఉండాలి.
- సేవారంగంలో పరిశ్రమ నెలకొల్పడానికి కనీస విద్యార్హత 8వ తరగతి పాసైఉండాలి.
- తయారీ రంగం పరిశ్రమకు యూనిట్ నెలకొల్పాలంటే 8వ తరగతి కంటే ఎక్కువ చదివి ఉండాలి.
- యూనిట్ ఏర్పాటైన తర్వాత రాయితీ సొమ్ము నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతుంది.
- కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులు (భార్య, భర్త కలిపి..)
- స్వయం సహాయక బృందాలు (ఏ ఇతర పథకాల కింద ప్రయోజనం పొందని బీపీఎల్‌కు చెందిన వారితో కలిపి)

పథకం కింద లభించే కొన్ని రకాల పరిశ్రమలు, సేవారంగాల జాబితా

పరిశ్రమలు (తయారీ రంగం)

- ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు
- అల్యూమినియం వెనెటియన్‌షేడ్స్
- పత్తి, ఇతర వస్త్రాల పరిశ్రమలు
- పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్
- అటవీ ఆధారిత ఉత్పత్తులు
- చేతితో తయారుచేసే కాగితం, ఫైబర్ పరిశ్రమలు
- డిస్ప్లే మానిటర్ల అసెంబ్లింగ్
- ఎలక్ట్రానిక్ గ్యాస్ లైటర్ల అసెంబ్లింగ్
- చిన్న వ్యాపార నమూనా (నాన్‌వోవెన్‌బ్యాగ్, పెన్ మేకింగ్, షాంపూ, డిటర్జెంట్ మొదలైనవి)
- ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ పరికరాలు (ఎల్‌ఈడీలైట్, ఇన్వర్టర్, బ్యాటరీ మొదలైనవి)
- రసాయన / పాలిమర్లు / ఖనిజాలు (అంటుకునే టేపులు, డిటర్జెంట్, రసాయనాలు)
- ఫారెస్ట్ ఇండస్ట్రీ

సేవారంగం

- గ్రామీణ ఇంజనీరింగ్, బయోటెక్





వివరాల కోసం..

- కేవీఐసీ వెబ్‌సైట్ https;//www.kviconline.gov.in/pmegpe-portal/pmeghome/index.jsp
- ఎంఎస్ఎంఈ వెబ్‌సైట్ https;//msme.gov.in.en2te.search.translate.goog/1-prime-ministers-employment-generation-programme-pmegp

సద్వినియోగం చేసుకోండి




జిల్లాలో ఈ పథకం పారిశ్రామిక అభివృద్ధికి ఎంతో దోహదపడుతుంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇది మంచి అవకాశం. నిరుద్యోగ యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిరుద్యోగ యువతీ యువకులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఉత్సాహవంతులు ముందుకు వస్తే వివరాలు తెలియచేస్తాం.

- నాగరాజు, జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల శాఖ

వేసవి వచ్చేసింది. బయట ఎండ వేడిమికి విలవిల్లాడుతున్నారు. ఇళ్లలో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ సమయంలో వృద్ధుల పరిస్థితి చెప్పనక్కర్లేదు. జాగ్రత్తలు తీసుకోకుంటే వడదెబ్బ బారిన పడటంతోపాటు కొన్నిసార్లు ప్రాణాపాయం సంభవించొచ్చని వైద్యులు సూచిస్తున్నారు. అప్రమత్తంగా ఉంటూ, సరైన జాగ్రత్తలు పాటిస్తే ఎండాకాలంలోనూ వృద్ధులు హాయిగా ఉండొచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ఆ జాగ్రత్తలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఫైరోజ్‌బేగం వివరిస్తున్నారు.

- వేసవిలో వృద్ధులకు ఇబ్బందులు
- పోషకాహారంతో ఆరోగ్యం
- నూనెలు.. మసాలాలు వద్దు



మీరు జాగ్రత్త..!

పుట్టపర్తి రూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఎండాకాలం అనగానే చెమటలు పట్టడం సర్వసాధారణం. అందువల్ల శరీరంలోని వేడి బయటకు వెళ్లి చల్లగా మారడానికి ఆస్కారం ఉంటుంది. వృద్ధుల్లో రక్తప్రసరణ తక్కువగా ఉండటంతో చెమటలు పట్టవు. అలా వేడి శరీరంలో ఉండిపోవడంతో వడదెబ్బ బారిన పడే అవకాశం ఉంటుంది. వయసు పైబడిన వారిలో ఎక్కువ మందికి మధుమేహం, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యలుంటాయి. వాటి నివారణకు వాడే మందుల కారణంగా చెమట పట్టే తత్వం తక్కువ ఉంటుంది. ఇదే సమయంలో మూత్రానికి ఎక్కువసార్లు వెళ్లాల్సి ఉంటుంది. తద్వారా శరీరంలో నీటిని కోల్పోతారు. హృదయ సంబంధిత, వణుకుడు వ్యాధులు ఉన్న వారు వాడే మందుల కారణంగానూ శరీరానికి చెమట పట్టే గుణాన్ని కోల్పోతారు. మానసిక సమస్యలతో బాధపడే వారిలోనూ ఈ ఇబ్బంది ఉంటుంది. మూత్రానికి ఎక్కువగా వెళ్లాల్సి వస్తుందన్న ఉద్దేశంతో కొందరు నీళ్లు తక్కువ తాగుతుంటారు. అదే సమయంలో వృద్ధుల్లో నీరు తాగాలనే ధ్యాస, దాహం వేసే గుణం మందగిస్తాయి. ఫలితంగా శరీరంలో మూడోవంతు నీటి ధాతువును కోల్పోతుంటారు. ప్రొస్టేట్ గ్రంధి, మూత్రకోశ వ్యాధి పీడితులు నీరు తక్కువ తాగడం ద్వారా శరీరం పొడారిపోయి వడదెబ్బ బారిన పడతారు.

జాగ్రత్తలు

వృద్ధులు వేసవిలో తప్పక నేత దుస్తులనే ధరించాలి. అవి వదులుగా ఉండాలి. వారు ఉండే గదులు చల్లగా ఉండేట్లు చూసుకోవాలి. తలనొప్పిగా ఉన్నా, కళ్లు తిరిగినా, వాంతులు, విరేచనాలు అవుతున్నా ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఈలోగా ఓఆర్ఎస్ తాగించాలి. కొబ్బరి నీళ్లు ఇస్తే శరీరానికి అవసరమైన లవణాలు అందుతాయి. పలచటి మజ్జిగ, తేలికగా అరిగే ఆహారం, ఎక్కువగా ద్రవపదార్థాలు తీసుకోవాలలి. ఏప్రిల్, మే నెలల్లో వృద్ధులు బయటకు రాకపోవడమే ఉత్తమం.

వ్యాయామం.. ఆహారం..

- ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి వ్యాయామం ఒక సాధనం. వేసవిలోనూ వృద్ధులు క్రమం తప్పకుండా వ్యాయామం చేయవచ్చు. ఉదయాన్నే చేయడం ఉత్తమం. ఇందుకు సంబంధించి సమస్యలుంటే వైద్యుల సలహా తీసుకోవాలి.
- ఉదయాన్నే తేనీరు తీసుకుని శరీరం సహకరించే వ్యాయామం చేయాలి. వీలైనంత వరకు నడిస్తే సరిపోతుంది. యోగాసనాలు, ధ్యానం మంచిది.
- మజ్జిగ కలిపిన జావ పదార్థాలు తీసుకుంటే ఎండవేడిమిని తట్టుకోగలరు.
- పోషక విలువలు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. నూనెలు, మసాలాలతో తయారు చేసిన వాటికి దూరంగా ఉండాలి.
- తీసుకున్న ఆహారం అరిగేటట్టు, వ్యాయామం ఉండేట్లు చూసుకోవాలి.
- ఒకేసారి ఎక్కువగా తినేసి ఆయాస పడకుండా పలుసార్లు తిని శరీరం తేలికగా ఉండేలా జాగ్రత్తపడాలి.
- ఆకుకూరలు, పండ్లు తీసుకుంటే అమ్లజన ఉత్పత్తికి దోహదపడతాయి.
- మినరల్స్ ఒంటికి పట్టేలా నిమ్మరసం, తేనె, చిటికెడు ఉప్పు, పంచదార కలిపిన ద్రావకం ఎక్కువగా తీసుకోవాలి.



విద్యుత్ అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీతో గృహ వినియోగదారులకు విద్యుత్తుశాఖ అవకాశం కల్పించింది. ఆ మేరకు ఈనెల 1 నుంచి జిల్లా విద్యుత్‌శాఖ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. క్రమబద్ధీకరణకు ఈ ఏడాది జూన్ 30 చివరి తేదీగా నిర్ణయించారు. అంతలోపు వినియోగదారులు లోడు క్రమబద్ధీకరణ చేసుకోవాలని సూచిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఒక కిలో వాట్‌కు సంబంధించి 1.10లక్షల కనెక్షన్లు ఉన్నట్లు సంబంధిత అధికారుల లెక్కలు చెబుతున్నాయి.

- ఆంధ్రజ్యోతి, అనంతపురం రూరల్

భలే చాన్స్..!

- విద్యుత్తు అదనపు లోడు క్రమబద్ధీకరణకు అవకాశం
- గృహ వినియోగదారులకు 50శాతం రాయితీ
- ఈఏడాది జూన్ 30 వరకు గడువు


విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయం

50శాతం రాయితీ

ప్రస్తుతం విద్యుత్తు వినియోగం బాగా పెరిగింది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత వినియోగానికి అనుగుణంగా వినియోగదారులు లోడు పునరుద్ధరణ చేసుకునేలా వీలు కల్పించింది. అంటే ప్రస్తుతం ఇళ్లలో వినియోగించే ఎలక్ట్రానిక్ పరికరాలకు వినియోగించే విద్యుత్తు అంచనా వేసి, కిలో వాట్లలో లెక్కిస్తారు. చాలా మంది వినియోగదారు లు ఇంటి విద్యుత్తుకు సంబంధించి ఒక కిలో వ్యాట్‌కు మాత్రమే డబ్బు చెల్లించి కనెక్షన్ తీసుకుంటారు. ప్రస్తుతం వినియోగం భారీగా పెరిగిన నేపథ్యంలో కొత్త కనెక్షన్లు తీసుకునేవారికి మినిమం 2కేవీ లేదంటే 3కేవీ వరకు



డిపాజిట్ వసూలు చేస్తున్నారు. పాత వాటికి సంబంధించిన కనెక్షన్లు అలానే ఉండిపోవడంతో విద్యుత్తు పరమైన సమస్యలు తలెత్తున్నాయి. అందుకే ఆ వినియోగదారుల నుంచి అదనపు లోడు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పిస్తున్నారు. దీనివలన వినియోగదారు లకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడానికి వీలుంటుందని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. ఇలాంటి కనెక్షన్లు జిల్లా వ్యాప్తంగా 1,10,735 ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇందులో అనంతపు డివిజన్ పరిధిలో 45,494, గుత్తి డివిజన్‌లో 38,053 కనెక్షన్లు, కళ్యాణదుర్గం డివిజన్‌లో 27,188 కనెక్షన్లు ఉన్నాయి.

రూ.2వేలు చెల్లించాలి. సెక్యూరిటీ డిపాజిట్ రూ.200, దరఖాస్తు ఫీజు తదితరాలు విద్యుత్ శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పుడు 50శాతం రాయితీలో ఈ అవకాశాన్ని కల్పించినట్లు అధికారులు చెబుతున్నారు. కిలో వాట్ రూ.రెండు వేలుంటే.. అందులో సగం డబ్బు చెల్లిస్తే సరిపోతుందంటున్నారు. అదనపు చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. వినియోగదారులు ఆన్‌లైన్‌లోనే ఈప్రక్రియను చేసుకోవచ్చని, అలాకాని పక్షంలో సంబంధిత విద్యుత్తు కార్యాలయాల్లో అధికారులను సంప్రదించి లోడు క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం ఉంది.

సద్వినియోగం చేసుకోవాలి



అదనపులోడు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీ అవకాశాన్ని గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి. వినియోగదారులు విద్యుత్‌శాఖ వెబ్‌సైట్ ఏపీఎస్పీడీసీఎల్‌లో అదనపు లోడు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవచ్చు. స్థానిక విద్యుత్ సెక్షన్ కార్యాలయాలు, ఈఆర్ఓ కార్యాలయాల్లో కూడా సంప్రదించవచ్చు.

- శేషాద్రిశేఖర్, ఎస్ఈ, విద్యుత్ శాఖ, అనంతపురం జిల్లా

జూన్ ఆఖరివరకు అవకాశం

అదనపులోడు క్రమబద్ధీకరణకు ఈ ఏడాది జూన్ వరకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు విద్యుత్తు అధికారులు చెబుతున్నారు. సాధారణంగా కిలో వాట్ విద్యుత్తు కనెక్షన్ తీసుకోవాలంటే డెవలప్‌మెంట్ చార్జీ రూపంలో

విశ్వసనీయతకు మారుపేరు ఆంధ్రజ్యోతి

అట్టహాసంగా ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా


కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రాకు హాజరైన పాఠకులు


కన్సొలేషన్ బహుమతుల ఎంపిక

సంతోషంగా ఉంది..



ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లాటరీలో మొదటి బహుమతి రావడం సంతోషంగా ఉంది. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నాకు ఫోన్ చేసి విషయం చెప్పడం మరిచిపోలేని అనుభూమతి. పదేళ్ల క్రితం నాకు కన్సొలేషన్ బహుమతి వచ్చింది. మేము ఆంధ్రజ్యోతి అభిమానులం. పన్నెండేళ్లుగా క్రమం తప్పకుండా కొని చదువుతున్నాం. ఆంధ్రజ్యోతిలో ఉన్నది ఉన్నట్లు రాస్తారు. నైతిక విలువలు పాటిస్తారు. కూపన్లు పంపడానికి నా భర్త విశ్వనాథ్ సహకరించారు.

- టి. స్వప్న, కదిరి, మొదటి బహుమతి

చాలా ఆనందంగా ఉంది..



ఆంధ్రజ్యోతి లక్కీడ్రాలో ద్వితీయ బహుమతి రావడం చాలా ఆనందంగా ఉంది. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి నాకు ఫోన్ చేసి బహుమతి పొందారని చెప్పడంతో ఎంతో సంతోషించాను. మూడేళ్లుగా ఆంధ్రజ్యోతి పాఠకుడిగా ఉన్నాను. ప్రతి రోజూ ఆంధ్రజ్యోతి పత్రికను చదువుతుంటాను. విలువలు కలిగిన పత్రిక ఆంధ్రజ్యోతి. అలాంటి పత్రిక ద్వారా ద్వితీయ బహుమతిగా రిఫ్రిజిరేటర్ గెలుచుకోవడం ఆనందంగా ఉంది.

-మహబూబ్‌పీరా, కణేకల్లు, ద్వితీయ బహుమతి

పట్టలేనంత ఆనందంగా ఉంది



ఆంధ్రజ్యోతి పత్రికను రెండేళ్లగా కొనుగోలు చేస్తున్నాం. పేపర్‌లో వచ్చిన కూపన్లను కార్యాలయానికి పంపాం. లక్కీ డ్రాలో మూడో బహుమతిగా టీవీ వరించింది. ఫోన్ చేసి విషయం తెలియజేయగానే పట్టలేనంత ఆనందం కలిగింది. ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి కృతజ్ఞతలు.

- మహాలక్ష్మి, లక్ష్మీచెన్నకేశవపురం, ధర్మవరం, మూడవ బహుమతి

(5వ పేజీ తరువాయి)

వారు అన్నారు. ఆంధ్రజ్యోతిని ఆదరిస్తున్న పాఠకులకు ఇలాంటి బహుమతులు మరింత ఉత్తేజాన్ని ఇస్తాయని అన్నారు. 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' పేరిట ఇటీవల ప్రారంభించిన కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంలో భాగం కావడం అభినందనీయమని అన్నారు.

సరదా సన్నివేశం

ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రా కార్యక్రమంలో సరదా సన్నివేశం చోటుచేసుకుంది. మొదటి విజేతను ఎంపిక చేసిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, విజేత టి.స్వప్నకు ఫోన్ చేశారు. ఆమె భర్త ఫోన్ లిఫ్ట్ చేయగా.. 'స్వప్న లక్కీ డ్రాలో మొదటి బహుమతి బైక్ గెలుచుకున్నారు..' అని ఎమ్మెల్యే తెలియజేశారు. ఆయన థాంక్యూ మేడం అంటూనే పక్కనే ఉన్న స్వప్నకు ఫోన్ ఇచ్చారు. ఆమెతో ఎమ్మెల్యే కాసేపు సరదాగా మాట్లాడారు. 'మీకు బైక్ తోలడం వచ్చా?' అని అడిగారు. ఇదే సందర్భంలో మరోమారు ఫోన్ అందుకున్న స్వప్న భర్త, 'మేడమ్... మీరు తీసిన మొదటి బహుమతి కూపన్ మాదే వచ్చింది...' అని మరోమారు ధన్యవాదాలు తెలిపారు. 'బైక్ మీరు తీసుకుంటారు కదా.. మీ భార్య స్వప్నకు స్కూటర్ తీసివ్వండి' అని ఎమ్మెల్యే అనడంతో అటువైపు నుంచి నవ్వులు వినిపించాయి. లక్కీ డ్రాలో పాల్గొనేందుకు వచ్చిన పాఠకుల్లోనూ అదే ఆనందం కనిపించింది. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి రెండో బహుమతి విజేతను ఎంపిక చేసేందుకు తీసిన కూపన్‌లో కణేకల్లుకు చెందిన మహబూబ్ పీరా పేరు వచ్చింది. ఆయనకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే.. 'రంజాన్ మాసంలో మీకు బహుమతి వచ్చింది..' అని అభినందనలు తెలియజేశారు. మూడో బహుమతి కూపన్‌ను అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ అనంతరాముడు తీయగా.. ధర్మవరం పట్టణానికి చెందిన మహాలక్ష్మి పేరు వచ్చింది. తన కాలేజీ పేరు అనంత లక్ష్మి.. విజేత మహాలక్ష్మి అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. విజేతకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ గోపాల్‌నాయుడు, బ్యూరో ఇన్‌చార్జి వెలుగు రామకృష్ణుడు, ఏబీఎన్ ప్రతినిధి బొబ్బూరి సురేష్‌బాబు, ప్రకటనల విభాగం డిప్యూటీ మేనేజర్ మారుతీప్రసాద్, డిప్యూటీ సర్క్యులేషన్ మేనేజర్ నారాయణస్వామి నాయక్, ప్రొడక్షన్ విభాగం అసిస్టెంట్ మేనేజర్ రమేష్, టెక్నికల్ హెడ్ నవీన్ కుమార్, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.




లక్కీడ్రా తీస్తున్న పాఠకులు

కన్సొలేషన్ బహుమతుల విజేతలు...

పేరు	ప్రాంతం
1. ఇల్లూరు సురేంద్రగుప్త	పామిడి
2. జి. హీరాలాల్‌రావు	గుంతకల్లు
3. ఎస్. గౌతమ్	ముదిగుబ్బ
4. ఎ. విజయలక్ష్మి	తాడిపత్రి
5. హేమావతి	అనంతపురం
6. ఎస్. నరసింహులు	కదిరి
7. జి. రమాబాయి	గుత్తి ఆర్ఎస్
8. పి. కొండయ్య	తాడిపత్రి
9. బి. శ్రీనివాసులు	నల్లచెరువు
10. ఎస్. రహంతుల్లా	ధర్మవరం
11. ఎం. ఫక్రుద్దీన్	అనంతపురం
12. కె. ఖసీఫా	గుంతకల్లు
13. పి అరుణశ్రీ	అనంతపురం
14. జి. చెన్నకేశవులు	హిందూపురం
15. ఎం. అబ్దుల్ రహిమాన్	హిందూపురం
16. కె. నాగసుధ	అనంతపురం
17. ఆకుల రాజ	అనంతపురం
18. డి. శ్రీచందన	ధర్మవరం
19. పి. సరోజమ్మ	అనంతపురం
20. ఎస్. ధనుంజయకుమార్	ఆత్మకూరు
21. జి. రాజ్యలక్ష్మి	గుంతకల్లు
22. సి. సౌజన్య	అనంతపురం
23. ఎం. సుజాత	కదిరి
24. డి. రామాంజనేయులు	అనంతపురం
25. ఎస్. తులసి	హిందూపురం
26. సాయిగణేష్	అనంతపురం
27. ఎస్. ఉమాదేవి	కొత్తచెరువు
28. డి. రమీజా	అనంతపురం
29. కె. సత్యప్రసాద్‌రావ్	మాలాపురం
30. బి. తనూజ	అనంతపురం
31. పి. హరి	శింగనమల
32. జి. యశోద	రాయదుర్గం
33. సి. గోవిందరాజులు	తాడిపత్రి
34. ఎ. మల్లికార్జున	అనంతపురం
35. కె. సురేష్‌బాబు	నల్లమాడ
36. సి. సరోజమ్మ	గుంతకల్లు
37. కె. నిజాముద్దీన్	పామిడి
38. డి. వెంకటరాజు	పెద్దపప్పూరు
39. ఎస్. చలపతి	అనంతపురం
40. వెంకటతులసి	అనంతపురం
41. ఎస్. పరమేష్	అనంతపురం
42. వి. శ్రీనివాసులు	అనంతపురం
43. బి. సత్యనారాయణ	కృష్ణాపురం
44. ఎస్. శ్రీనివాసులు	అనంతపురం
45. కె. శ్వేత	కదిరి
46. మాల ఆనందమ్మ	బెళుగుప్ప
47. పి. హరికృష్ణ	అనంతపురం
48. ఎం. సత్యనారాయణ	అనంతపురం
49. శివశంకర్	కదిరి
50. ఆర్. సరస్వతి	రాయదుర్గం
51. రామాయణం సరస్వతి	అనంతపురం
52. జి. నాగరాజు	ధర్మవరం
53. జే. మహేశ్వరీ	నార్పల
54. బి. గీతిక	అనంతపురం
55. సి. నాగరాజు	అనంతపురం
56. జి. సుశీల	గుంతకల్లు
57. జి. జయలక్ష్మి	తాడిపత్రి
58. వి. భరత్‌కుమార్	గుంతకల్లు
59. కె. రామాంజనేయులు	పెనుకొండ
60. ఏ. ఆదినారాయణ	అనంతపురం
61. జి. విజయలక్ష్మి	అనంతపురం
62. ఎస్. రహంతుల్లా	పెద్దవడుగూరు
63. బి. నాగభూషణం	కంబదూరు
64. సీకేఎస్ బాషా	హిందూపురం
65. కె. శ్రీరాములు	అనంతపురం
66. టి. రాజా	కదిరి
67. ఎం. విజయనాయుడు	గుంతకల్లు
68. ఎస్.వెంకటయ్య	తాడిపత్రి
69. ఎం. భారతి	కదిరి
70. ఆర్. చంద్రసింగ్	గాండ్లపెంట
71. ఎద్దుల కుమార్	గుత్తి
72. వై. విశ్వేశ్వరయ్య	హిందూపురం
73. ఆర్. వీనప్ప	అనంతపురం
74. కె. వెంకటపవన్‌కుమార్	బెంగళూరు
75. ఆర్. ప్రేమాన్విత	అనంతపురం
76. జి. శ్రీనివాసులు	బత్తలపల్లి
77. శ్రీలక్ష్మి	బెంగళూరు
78. వై. శ్రీపతి	అనంతపురం
79. సి. రామముని	అనంతపురం
80. కె. చంద్రశేఖర్	యాడికి
81. చేతన్‌సాయి	అనంతపురం
82. పి. కిరణ్‌కుమార్	బెంగళూరు
83. జి. శివప్రకాష్	యాడికి
84. జి. శ్రీనివాసులు	శెట్టూరు
85. వి. వెంకటేశులు	డి. హోన్నూరు
86. ఎం. ఖాదర్‌బాషా	తాడిపత్రి
87. సి. పార్వతి	అనంతపురం
88. ఎం. నవీన్‌కుమార్	ముదిగుబ్బ
89. కె. సీతాలక్ష్మి	బెంగళూరు
90. కేవీ మయాంక్‌సాయి	అనంతపురం
91. ఎస్. మల్లికార్జున	గుంతకల్లు
92. ఏ. రామాంజనేయులు	గుత్తి
93. పి. నరసింహులు	ధర్మవరం
94. జి. జయప్రకాష్	మామిళ్లకుంట క్రాస్
95. శ్రీ దివ్య సిల్క్స్ అండ్ శారీస్	ధర్మవరం
96. పి. త్రిపుర	బుక్కరాయసముద్రం
97. డీకేఎల్ సురేష్‌బాబు	హిందూపురం
98. బి. జయరంగప్ప	అనంతపురం
99. బి. ఉదయభాస్కర్	ఉరవకొండ
100. బి. రాజేంద్రప్రసాద్	కక్కలపల్లి
101. ఎం. విశ్వేశ్వరయ్య	కదిరి
102. బి. నవ్య తేజస్విణి	మామిళ్లకుంట క్రాస్
103. జి.పుల్లయ్య	తాడిపత్రి
104. వై. పుష్పలత	అనంతపురం
105. బి. ఆనంద్	రుద్రంపేట
106. జీ.ఎల్. వెంకటేష్‌గుప్త	హిందూపురం
107. బి. నాగలిఖిత్	అనంతపురం
108. జి. త్రివిక్రమ్ రాజు	బళ్లారి
109. టి. కవిత	అనంతపురం
110. సి. రామ్మోహన్‌రెడ్డి	ఎన్‌పీ కుంట
111. జి. రహీమ్ బాష	అనంతపురం
112. ఎ. చిట్టమ్మ	ఉరవకొండ
113. కేవీ నాగరాజు	బెంగళూరు
114. బి. వామిక	అనంతపురం
115. బి. కుళ్లాయప్ప	బళ్లారి
116. ఎన్. జానకీరాములు	అనంతపురం
117. జే. రాజేంద్రప్రసాద్	అనంతపురం
118. సి. సువార్తమ్మ	బళ్లారి
119. ఓంకార్	ఆకుతోటపల్లి
120. ఎన్. రాజేశ్వరీ	అనంతపురం
121. విజయ్‌కుమార్	అనంతపురం
122. జి. చంద్రశేఖర్	వజ్రకరూరు
123. ఆర్. రమేష్	పెనుకొండ
124. ఎస్. అబ్దుల్ జిలాన్	మడకశిర
125. డి. లోకేష్	గార్లదిన్నె

గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైలు

గుంతకల్లు, మార్చి25(ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బెంగళూరు-కలబురగి మధ్య (వయా గుంతకల్లు) అప్ అండ్ డౌన్ ట్రిప్ ప్రత్యేక రైలును నడపనున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎస్ఎంవీటీ బెంగళూరు-కలబురగి ప్రత్యేక రైలు (నం. 06519) ఈనెల 28వ తేదీ రాత్రి 9.15 గంటలకు బెంగళూరులో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.40 గంటలకు కలబురగికి చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణపు రైలు (నం.06520) ఈనెల 29వ తేదీ ఉదయం 9.35 గంటలకు కలబురగిలో బయలుదేరి అదేరోజు రాత్రి 8 గంటలకు బెంగళూరు చేరుకుంటుందని తెలియజేశారు. ఈ రైలు యల్హంక, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, మంత్రాలయం రోడ్డు, రాయచూరు, యాద్గిర్, షంషాబాద్ స్టేషన్ల మీదుగా గమ్యస్థానానికి చేరుకుంటుందన్నారు.

వసూళ్ల లక్ష్యం రూ.19.79 కోట్లు

మార్కెట్ కమిటీలకు టార్గెట్లు
అనంత జిల్లాకు రూ.13.93కోట్లు..
శ్రీసత్యసాయి జిల్లాకు రూ.5.86 కోట్లు

అనంతపురంరూరల్, మార్చి25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని మార్కెట్ కమిటీలకు సంబంధిత ఉన్నతాధికారులు లక్ష్యాలను నిర్ణయించారు. స్థానిక జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీ కార్యాలయంలో ఆర్జేడీ రామాంజనేయులు మంగళవారం మార్కెట్ యార్డుల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. రెండు జిల్లాల్లోని మార్కెట్ కమిటీలకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్కెట్ ఫీజు వసూళ్ల టార్గెట్లు కేటాయించారు. అనంతపురం జిల్లాలోని తొమ్మిది కమిటీలకు రూ.13.93 కోట్లు నిర్ణయించారు. శ్రీసత్యసాయి జిల్లాలోని 8 మార్కెట్ యార్డులకు రూ.5.86కోట్ల లక్ష్యాలను నిర్ధేశించారు. ఈసందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ.. గతేడాది మార్కెట్ కమిటీల లక్ష్యాలు, వసూళ్లను దృష్టిలో ఉంచుకుని టార్గెట్లు నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీలు సత్యనారాయణ చౌదరి, మూర్తి, ఆయా యార్డుల కార్యదర్శులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ	పన్ను వసూళ్ల లక్ష్యం
అనంతపురం	రూ.5.25 కోట్లు
గుత్తి	రూ.29 లక్షలు
గుంతకల్లు	రూ.75 లక్షలు
కళ్యాణదుర్గం	రూ.70 లక్షలు
రాప్తాడు	రూ.51 లక్షలు
రాయదుర్గం	రూ.1.84 కోట్లు
శింగనమల	రూ.1.22 కోట్లు
తాడిపత్రి	రూ.2.42 కోట్లు
ఉరవకొండ	రూ.95 లక్షలు
ధర్మవరం	రూ.64లక్షలు
గోరంట్ల	రూ.78 లక్షలు
హిందుపురం	రూ.2.10 కోట్లు
కదిరి	రూ.95 లక్షలు
మడకశిర	రూ.24 లక్షలు
పెనుకొండ	రూ.20 లక్షలు
పుట్టపర్తి	రూ.80 లక్షలు
తనకల్లు	రూ.15 లక్షలు

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్


అరెస్ట్ వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ

మూడు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఐదుగురు నిందితులు..
18 ద్విచక్రవాహనాల స్వాధీనం

అనంతపురం క్రైం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాలు చోరీ చేసే అంతర్ జిల్లా ముఠాలను అనంతపురం పోలీసులు అరెస్టు చేశారు. సీసీఎస్, వన్‌టౌన్, త్రీటౌన్ పోలీసులు సంయుక్తంగా ఐదుగురిని అదుపులోకి తీసుకుని, రూ.16లక్షల విలువైన 18 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు ఎస్పీ డీవీ రమణమూర్తి మంగళవారం కేసు వివరాలను వెల్లడించారు.

నిందితులు వీరే..

అనంతపురం భవానీనగర్‌కు చెందిన వనరస జితేంద్ర, ఇందిరానగర్‌కు చెందిన షేక్ తౌహిత్, కదిరి మండలం ముత్యాల చెరువుకు చెందిన నల్ల నాచప్పగారి గణేష్, నూర్ మహమ్మద్, ఓ బాలుడు.

ముఠాలుగా ఏర్పడి..

పట్టుబడిన ఐదుగురు ముఠాలుగా ఏర్పడి అనంతపురం, కడప జిల్లాలలో ద్విచక్రవాహనాలను ఎత్తుకెళ్లారు. మద్యం, జూదానికి బానిసలై.. డబ్బుకోసం చోరీలకు పాల్పడ్డారు.

- వనరస జితేంద్ర అలియాస్ సిద్దు ఒక్కడే చోరీలకు పాల్పడేవాడు. ఇతను డ్రైవర్‌గా పనిచేసేవాడు. ఒక్కడే వెళ్లి పార్కింగ్ ప్రదేశాల్లో ద్విచక్రవాహనాలను ఎత్తుకెళ్లాడు. ఇతనిపై అనంతపురం టూటౌన్, త్రీటౌన్, రూరల్, గుత్తి పోలీస్‌స్టేషన్ల పరిధిలో 8 కేసులున్నాయి.
- షేక్ తౌహిద్ అలియాస్ సోనూ మరో బాలుడితో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. కార్పెంటర్‌గా పనిచేసే షేక్ తాహిద్, అతడి స్నేహితుడు (మైనర్) దొంగతనాలకు పాల్పడ్డారు. అనంతపురం వన్‌టౌన్, ధర్మవరం టూటౌన్ పోలీసస్టేషన్ల పరిధిలో ఇద్దరిపై ఆరేసి కేసులున్నాయి. మైనర్‌పై రెండు బైక్ చోరీ కేసులున్నాయి.
- నల్లనాచప్ప గారి గణేష్ బేల్దారిగా, నూర్ మహమ్మద్ బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇద్దరిదీ ఒకే ఊరు.. స్నేహితులు. వీరిపై ఆరు కేసులున్నాయి. ఐదు కేసులు కడప జిల్లాలో, ఒక కేసు అనంతపురంలో నమోదైంది.
- ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అనంతపురం సీసీఎస్, వన్‌టౌన్, త్రీటౌన్ సీఐలు జైపాల్‌రెడ్డి, ఇస్మాయిల్, రాజేంద్రనాథ్‌యాదవ్, శాంతిలాల్, తమ సిబ్బందితో ప్రత్యేక బృందంగా ఏర్పాడ్డారు. విశ్వసనీయ సమాచారం మేరకు అనంతపురంలోని ఎస్‌జేఆర్ ఫంక్షన్ హాల్ వద్ద నిందితులను అరెస్ట్ చేశారు.

వృద్ధురాలి అనుమానాస్పద మృతి


లక్ష్మిదేవి (ఫైల్)

యాడికి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రానికి చెందిన చెన్నంశెట్టి లక్ష్మీదేవి (80) మృతి అనుమానాస్పదంగా మారింది. స్థానిక హైస్కూల్ సమీపాన ఉన్న వంకలో గుర్తు తెలియని మహిళ మృతదేహం పడి ఉందని మంగళవారం పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ వెంకటరమణయ్య, ఏఎస్ఐ వెంకటేష్ సిబ్బందితో కలిసి వంక వద్దకు వెళ్లారు. కంపచెట్ల మధ్య కుక్కలు పీక్కు తింటున్న ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఆ మహిళ ఆనవాళ్లు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయి. ఈనెల 18న యాడికిలోని ఆంజనేయస్వామి గుడి ఎదురుగా నివాసం ఉంటున్న మతిస్థిమితం చెన్నంశెట్టి లక్ష్మీదేవి కనబడటం లేదన్న విషయం సోషల్‌మీడియాలో వైరల్ అయ్యింది. సోషల్‌మీడియాలో సమాచారం పెట్టిన నెంబర్‌కు పోలీసులు మృత దేహం వద్ద నుంచే ఫోన్‌చేసి వివరాలు వెల్లడించారు. వెంటనే మృత దేహం వద్దకు రావాలని తెలిపారు. సమాచారం అందుకున్న మల్లికార్జున అనే వ్యక్తి అక్కడికి వచ్చి మృతి చెందినది తమ తల్లి అని, పేరు చెన్నంశెట్టి లక్ష్మి దేవి అని తెలిపారు. మృతదేహంపై చీర, ఆమె తలవెంట్రుకలు, మెడలోని నల్లపూసల దండ ఆధారంగా ఆమె తన తల్లి అని గుర్తించాడు. మతిస్థిమితం లేక వారంరోజుల కిందట ఇంటి నుంచి వెళ్లిపోయిందని, ఎంత గాలించినా ఆమె ఆచూకీ లభించలేదని తెలిపారు. మల్లికార్జున ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి భర్త లక్ష్మయ్య, వివాహితులు అయిన ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

'నవోదయ'కి 37 మంది విశ్వం విద్యార్థుల ఎంపిక

తిరుపతి(విద్య), మార్చి25 (ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2025-26 విద్యాసంవత్సరానికి నిర్వహించిన ప్రవేశపరీక్షల్లో తిరుపతికి చెందిన విశ్వం విద్యాసంస్థల విద్యార్థులు 37మంది ఎంపికైనట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, స్కూల్ చైర్మన్ డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. విక్రమ్, గోపిక, జీవన్, సాయిరెడ్డి, శరత్‌చంద్ర, నవదీప్‌యాదవ్, జాహ్నవి, జశ్వంత్, మిథున్, మిహాల్, నితీష్‌సాయి, సోహిని, అభ్యుదయ, సోహిత్‌తోపాటు మొత్తం 37మంది సీట్లు సాధించారన్నారు. 35 సంవత్సరాలుగా జాతీయస్థాయిలో నిర్వహించే సైనిక్, నవోదయ, మిలటరీస్కూల్స్ ప్రవేశపరీక్షల్లో తమ విద్యార్థులు విజయపరంపరని కొనసాగిస్తున్నారని చెప్పారు. ఉత్తమ ఫలితాలతోపాటు అత్యుత్తమ మార్కులు, ర్యాంకులు సాధిస్తుండడం సంతోషంగా ఉందంటూ విద్యార్థులను అభినందించారు. ఎంపికైన వారికి కరస్పాండెంట్ ఎస్.తులసీవిశ్వనాథ్, అకడమిక్ డైరెక్టర్ ఎస్.విశ్వచందన్‌రెడ్డి, విశ్వశ్రీ, టీచర్లు అభినందనలు తెలిపారు.


నవోదయలో సీట్లు సాధించిన విద్యార్థులు

న్యూస్ బాక్స్

ఇంటింటి చెత్త సేకరణ మెరుగుపడాలి: డీఎఫ్ఓ

అనంతపురం న్యూటౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటింటి చెత్త సేకరణ మరింత మెరుగుపడాలని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజనాయుడు పేర్కొన్నారు. దీంతో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఆయన మంగళవారం బుక్కరాయసముద్రం మండలంలోని వెంకటాపు రం పంచాయతీలో తనిఖీ చేశారు.

● చెన్నేకొత్తపల్లి: ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని సత్యసాయి జిల్లా డీపీఓ సమత ఆదేశించారు. డీపీఓ మంగళవారం చెన్నేకొత్తపల్లిలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అశోక్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి, సిబ్బంది ఉన్నారు.

రైతుకు గుర్తింపు సంఖ్య తప్పని సరి

గార్లదిన్నె, మార్చి 25(ఆంధ్రజ్యోతి): భూమి కలిగిన ప్రతి రైతు ప్రత్యేక విశిష్ట సంఖ్యను రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ సూచించారు. ఆమె మంగళవారం మండలపరిధిలోని మర్తాడు, యర్రగుంట్ల రైతు సేవా కేంద్రాల్లో నిర్వహిసున్న విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్టర్‌ను ఏఓ సోమశేఖర్‌తో కలసి పరిశీలించారు. భూమిఉన్న రైతు లంద రు తప్పక విశిష్ట గుర్తింపు సంఖ్యను రిజిస్టర్ చేసుకోవాలన్నారు.

ఎస్కేయూ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రామచంద్ర

అనంతపురం సెంట్రల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఎస్కేయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభను చాటారు. ఈ నెల 22న ఎస్వీ యూనివర్సిటీలో నిర్వహించిన క్రైడాటర్స్-25 జాతీయ సాంకేతిక సదస్సులో ప్రతిను కనబర్చి ప్రథమ బహుమతి అందుకున్నారు. విద్యార్థులు ఐశ్వర్య, కావ్య, నాగేశ్వరరావు, వెంకటేష్‌ను మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర, హెచ్ఓడీ ప్రదీప్‌కుమార్ అభినందించారు.

గేట్‌లో హేమంత్‌రెడ్డికి ఏడో ర్యాంకు



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్

అనంతపురం సెంట్రల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్) లో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి హేమంత్‌రెడ్డి ఏడో ర్యాంకు సాధించాడు. వీసీ ప్రొఫెసర్ సుదర్శన రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ క్రిష్ణయ్య, ఓఎస్‌డీ టు వీసీ ప్రొఫెసర్ దేవన్న, ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మమత మంగళవారం అభినందించారు.

నేటి నుంచి 144 సెక్షన్: తహసీల్దార్

రామగిరి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్ష ఎన్నిక గురువారం జరగనుంది. ఈ నేపథ్యంలో బుధవారం నుంచే స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్టు తహసీల్దార్ జమానుల్లా ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధ, గురు, శుక్రవారాల్లో ఈ నిబంధనలు అమలులో ఉంటాయన్నారు. గురువారం ఎంపీపీ ఎన్నిక ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

గ్రామాల్లో గొడవలకు దిగకండి : సీఐ

గ్రామాలలో గొడవలు చేసుకుని, ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగిరి సీఐ శ్రీధర్ హెచ్చరించారు. గురువారం రామగిరి ఎంపీపీ ఎన్నిక ఉండటంతో ఫ్యాక్షన్ గ్రామమైన పోలేపల్లిలో మంగళవారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి పోలీసులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఉచిత శిక్షణ
బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ సుమన జయంతి

అనంతపురం ప్రెస్‌క్లబ్, మార్చి25(ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీకి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ సుమన జయంతి మంగళవారం ప్రకటనలో తెలిపారు. టెట్ అర్హత సాధించిన జిల్లాకు చెందిన బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 08554-275575 నంబరులో సంప్రదించాలన్నారు.

ఎస్సీ మహిళలకు ఉచిత శిక్షణ
ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాధిక

అనంతపురం ప్రెస్‌క్లబ్, మార్చి25(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎస్సీ నిరుద్యోగ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాధిక మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామన్నారు. జిల్లాలో 30 మందికి అవకాశం కల్పిస్తామన్నారు. సాయినగర్ ఒకటో క్రాస్‌లోని 30వ సచివాలయం వద్దనున్న స్కిల్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. వివరాలకు 9908620306 నంబరులో సంప్రదించాలన్నారు.

28న జాబ్‌మేళా

అనంతపురం క్లాక్‌టవర్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పలు సంస్థల్లో ఉద్యోగాల భర్తీకి ఈనెల 28వ తేదీన స్థానిక రామ్‌నగర్‌లోని నలంద డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ప్రతాప్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీ ఫార్మసీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ చదివిన 18 నుంచి 34 సంవత్సరాలలోపు వారు అర్హులన్నారు. వివరాలకు 8317520929 నంబరులో సంప్రదించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

రామగిరి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రానికి చెందిన పవన్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. పవన్ మంగళవారం సాయంత్రం ఎన్ఎస్ గేటు వైపు నుంచి రామగిరికి ద్విచక్రవాహనంలో వెళ్తున్నాడు. ధర్మవరం వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో పవన్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనం ద్వారా అనంతపురం తరలించారు. పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి కారణమైన కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టారు.

వ్యక్తి అదృశ్యం

అనంతపురం క్రైం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): నగరంలోని రంగస్వామినగర్‌కు చెందిన ఉరవకొండ మహమ్మద్ రఫీ అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. అతడు లలితకళాపరిషత్ ఎదుట రోడ్డుపై దుస్తులు విక్రయిస్తూ ఉంటాడు. మంగళవారం ఉదయం 10గంటల సమయంలో అక్కడ పనిచేస్తున్న ఇద్దరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. ఎంతసేపటికీ రాకపోవడంతో కుటుంబసభ్యులు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా గతంలోనూ ఇతను ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించినట్లు తెలిసింది.



వాసవీమాతకు చీరలు సమర్పించిన దృశ్యం



సామూహిక సహస్ర నామార్చనలో పాల్గొన్న భక్తులు

వాసవీమాతకు ఘనంగా వస్త్రార్చన

అనంతపురం కల్చరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఫాల్గుణ బహుళ ఏకాదశిని పురస్క రించుకుని మంగళవారం సాయంత్రం కొత్తూరు వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి నూతన వస్త్రార్చన పూజలను ఘనంగా నిర్వహించారు. దాదాపు వెయ్యి చీరలను అమ్మవారి ఎదుట ఉంచి పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులు సామూహిక సహస్ర నామార్చన, కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో వాసవీ మహిళా మండలి అధ్యక్షురాలు నిర్మలాదేవి, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

టీడీ జనార్దన్‌కు ఘన స్వాగతం



టీడీ జనార్దన్‌కు స్వాగతం పలుకుతున్న వెంకటశివుడుయాదవ్ తదితరులు



స్వాగతం పలుకుతున్న వైకుంఠం ప్రభాకర్ చౌదరి, గంపన్న తదితరులు

అనంతపురం అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్‌కు ఆ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం అనంతపురం నగరానికి వచ్చిన ఆయన్ను టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారామ్, నాయకులు పీఎల్ఎన్‌మూర్తి, పరమేశ్వరన్, కడియాల కొండన్న, గోపాల్ గౌడ్, లక్ష్మీనరసింహ, స్వప్న, సంగా తేజస్విని, ఇస్మాయిల్, ఓంకార్‌రెడ్డి, తాటి మధు, నెట్టెం బాలకృష్ణ, వడ్డే భవానీ, చరిత, అయేషా తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

వైకుంఠం ఇంటికి టీడీ జనార్దన్ : జిల్లా పర్యటనకు వచ్చిన టీడీ జనార్దన్ మంగళవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఇంటికి వెళ్లారు. ఆయనకు పభాకర్ చౌదరితోపాటు మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, ఇతర నాయకులు శాలువ కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ప్రభాకర్ చౌదరి పార్టీకి ఎంతో సేవ చేశారని, ఆయన సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుందని టీడీ జనార్దన్ అన్నారు. అలాగే టీడీ జనార్దన్‌కు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బంగి నాగ, నాయకులు లింగారెడ్డి, హనుమంతు, రవి చౌదరి, బొమ్మినేని శివ, విజయ్‌కుమార్ తదితరులు శాలువా, పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

పోక్సో చట్టంపై అవగాహన

అనంతపురం క్రైం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేషన్‌లోని సమావేశపు హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ హాజరై పోక్సో చట్టం గురించి వివరించారు. ఐసీడీఎస్ అధికారి పద్మావతి, మెప్మా విభాగం శ్రీనివాసులు, సీఓలు, మహిళలు పాల్గొన్నారు.

● అనంతపురంరూరల్: ప్రతి ఒక్కరికీ పోక్సో చట్టంపై అవగాహన అవసరమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఇటుకలపల్లి పంచాయతీ పరిధిలోని చిన్నకుంట గ్రామం ఎస్టీ కాలనీలో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఎంపీడీఓ దివాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ హాజరయ్యారు. చట్టంలోని విషయాలను వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోహన్‌కుమార్, ఇటుకలపల్లి సీఐ హేమంత్‌కుమార్, గ్రామ సర్పంచు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి లిక్కర్ స్కాం కొండంత : ఆలం

అనంతపురం అర్బన్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే.. జగన్‌రెడ్డి లిక్కర్ స్కాం కొండంతగా ఉందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మద్యం ఏరులై పారిందన్నారు. ప్రముఖ మద్యం బ్రాండ్లను పూర్తిగా పక్కన పెట్టి, నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ చేసిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు.

స.హ. చట్టంతో పాలనలో పారదర్శకత: డీసీఓ

అనంతపురం క్లాక్‌టవర్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు చట్టంతో పాలనలో పారదర్శకత పెరుగుతోందని జిల్లా సహకార శాఖ అధికారి (డీసీఓ) అరుణకుమారి పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి 2025ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా అధికారికంగా ప్రకటించిన నేప థ్యంలో మంగళవారం స్థానిక రామ్‌నగర్‌లోని రాయలసీమ సహకార శిక్షణ కేంద్రంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీఓ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ చట్టం జిల్లా అధ్యక్షుడు హొన్నూరప్ప, ఆర్‌సెటీసీ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, సమాచారహక్కు పరిరక్షణ చట్టం ఉపాధ్యక్షుడు రామలింగయ్య, సహకార శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల నిరసన

అనంతపురం క్రైం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పారిశుధ్యం విభాగంలో పనిముట్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లును మంజూరు చేయాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ ఛాంబర్ ఎదుట టీడీపీ నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనరసింహ మాట్లాడుతూ... అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవ తీసుకుని పనిముట్లు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. ఆ మేరకు కార్మికులకు పనిముట్లు ఇవ్వాలనే ఉద్దేశంతో గత ఏడాది నవంబర్‌లో వాటిని తెప్పించామన్నారు. గతంలో మేయర్ వసీం చేతులమీదుగా వాటిని కార్మికులకు అందజేశామన్నారు. టీడీపీ నాయకులు తెప్పించారనే ఉద్దేశంతోనే బిల్లు చేయకుండా అడ్డుకుంటున్నారన్నారు. వెంటనే బిల్లు మంజూరు చేయించాలని కమిషనర్‌ను కోరారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ సరిపూటి శ్రీకాంత్, టీడీపీ నాయకులు దనుంజయనాయుడు, రిషి, దీపు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారాయణస్వామికి డాక్టరేట్



కేంద్ర మంత్రి నుంచి డాక్టరేట్ అందుకుంటున్న నారాయణస్వామి

రాప్తాడు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెసరకుంట గ్రామానికి చెందిన రైతు శివయ్య కుమారుడు గుజ్జల నారాయణ స్వామికి ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐసీఏఆర్) డాక్టరేట్ ప్రధానం చేసింది. వంకాయ పంటలో ఆశించే నెమటోడ్స్ మీద జన్యు, మాలుక్యూలర్ పరిశోధనలకు గానూ డాక్టరేట్ ప్రదానం చేశారు. సోమవారం ఢిల్లీలో జరిగిన ఐసీఏఆర్ 63వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఉద్యాన విభాగంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చేతుల మీదుగా నారాయణస్వామి డాక్టరేట్ పొందారు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా నారాయణస్వామిని పలువురు అభినందించారు.

హత్యాయత్నం వెనుక ప్రకాష్‌రెడ్డి పాత్ర

● ఎమ్మెల్యే పరిటాల సునీత ● మాజీ సర్పంచ్‌కు పరామర్శ



బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డిపై హత్యాయత్నం వెనుక మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాత్ర ఉండొచ్చని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆరోపించారు. రుద్రంపేట సమీపంలోని మదర్ థెరిస్సా కాలనీలో గాండ్లపర్తి కొత్తపల్లి మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. బాధితుడు నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే పరిటాల సునీత మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు మోహన్‌రెడ్డి వైసీపీ నుంచి టీడీపీలో చేరారన్నారు. అలాగే ఒక భూమి వ్యవహారంలో బాధితుల పక్షాన నిలబడ్డారన్నారు. అప్పుడే తనను చంపేస్తామని వైసీపీ నాయకులు బెదిరించినట్లు బాధితుడు చెప్పారన్నారు. ఈ దాడి వెనుక గాండ్లపర్తి కొత్త పల్లి సర్పంచ్ భర్త కృష్ణారెడ్డి ఉన్నట్లు తెలుస్తోందన్నారు. అయితే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అండ లేకుండా ఇది జరిగే అవకాశం లేదన్నారు. తాము కూడా ప్రతిదాడులతో సమాధానం చెప్పవచ్చని, అది మంచి పద్ధతి కాదన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటే, ఇలాంటివి పునరావృతం కావన్నారు.

అధైర్యపడకండి.. అండగా ఉంటాం

●ఆత్మకూరు: మండల పరిధిలోని సనప గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు నీళ్ళపాళ కురుబ నాగన్న(60)రెండురోజులు క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మంగళవారం గ్రామానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులును పరామర్శించారు. అధైర్యపడకండి అండగా ఉంటామని భరోసా కల్పించారు. టీడీపీ మండల ఇన్‌చార్జ్ బాలాజీ, నాయకులు నారాయణ స్వామి, పరశురామ్, శ్రీనివాసులు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

●అనంతపురం రూరల్: ఎన్నికల మునుపు ఇచ్చిన మాట ప్రకారం అధికారం చేపట్టిన తొమ్మిది నెలల్లో ప్రజా సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆమె మంగళవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గంలోని పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురంరూరల్, ఆత్మకూరు, రాప్తాడు పరిధిలోని 21మందికి రూ. 25లక్షల చెక్కులను అందజేశారు.

టీడీపీ కార్యకర్తను చితకబాదిన సీఐ

● పోలీస్ స్టేషన్ ఎదుట నాయకుల ఆందోళన

బుక్కరాయసముద్రం, మార్చి25(ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యకర్త రామన్నను బుక్కరాయసముద్రం సీఐ కరుణాకర్ చితకబాదారు. దీంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్టేషన్ ఎదుట మంగళవారం ఆందోళనకు దిగారు. అప్పు విషయమై వివాదం తలెత్తడంతో స్థానికులు కొందరు పోలీసులతో మాట్లాడాలని రామన్నను ఆహ్వానించారు. దీంతో ఆయన మంగళవారం సాయంత్రం స్టేషన్‌కు వెళ్లారు. సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఇరువర్గాలకు సూచించారు. దీంతో ఆగ్రహించిన సీఐ, 'నా ఎదుటే మాట్లాడుతావా..? ఎవరు నువ్వు..?' అంటూ లాఠీకి పనిచెప్పారు. తనకు గుండెజబ్బు ఉందని, కొట్టవద్దని వేడుకున్నా వినిపించుకోలేదు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, నాయకులు నారాయణస్వామి, కేశన్న, తెలుగుయువత నాయకులు, మాజీ ఎంపీటీసీలు స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. సీఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, రాప్తాడు సీఐ హర్ష, ఆత్మకూరు, శింగనమల సీఐలు సిబ్బందితో అక్కడికి చేరుకుని విచారించారు. తమ పార్టీ నాయకులపై సీఐ అక్రమ కేసులు బనాయిస్తున్నారని టీడీపీ వర్గీయులు డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. లా అండ్ ఆర్డర్‌ను పక్కనపెట్టి పంచాయితీలు చేస్తుంటారని ఆరోపించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీఐ కరుణాకర్ తప్పు చేసుంటే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని డీఎస్పీ వారికి హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు.

యాత్రలతో పిల్లలకు విజ్ఞానం

అనంతపురం విద్య, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): బాల్యంలోనే విజ్ఞాన విహారయాత్రలకు వెళితే... పిల్లల్లో ఎంతో విజ్ఞానం పెరుగుతుంద ని డీఈఓ ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం జిల్లాకు చెందిన 131 మంది విద్యార్థులు 13 మంది గైడ్ టీచర్లతో రెండో విడత కుప్పంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సెంటర్‌కు సందర్శనార్థం బయలుదేరారు. సాయంత్రం డీఈఓ మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు ఉచితంగా ఈ యాత్రకు సదుపాయం కల్పిస్తోందన్నారు. రాత్రి 9 గంటలకు ఏపీసీ శైలజ జెండా ఊపి యాత్రకు వెళ్లే బస్సులను ప్రారంభించారు.

స్థలం కబ్జాకు కుట్ర..?

● గంగమ్మ తల్లి పూనిందని.. బొడ్రాయి పెట్టి పూజ

● టౌన్‌ప్లానింగ్ అధికారులు, పోలీసుల రాకతో జారుకున్న వైనం



వెలికి తీసిన రాయికి పూజలు చేసిన దృశ్యం

అనంతపురం క్రైం, మార్చి 23(ఆంధ్రజ్యోతి): నగరపాలిక స్థలాలను కబ్జా చేయడానికి చేయని ప్రయత్నమే లేదు. ఎక్కడ పడితే అక్కడ ఏదోలా ఆలోచిస్తూనే ఉన్నారు కొందరు ప్రబుద్ధులు. నగరంలోని 48వడివిజన్ పరిధిలోని గౌరవ్‌గార్డెన్స్ సమీపంలో ఉన్న నగరపాలిక స్థలంలో గంగమ్మ దేవత పేరుతో పూజలు నిర్వహించారు. కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, పోలీసులు ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. నగరంలోని ఐదోరోడ్డుకు చెందిన అంజి స్థానికంగా పూజారి. కొన్ని రోజులుగా రాత్రి సమయాల్లో సంబంధిత స్థలం వద్దకు వెళ్లి గంగమ్మ దేవత పూనిందని చెప్పేవాడు. అక్కడ రాతి విగ్రహం ఉందని రెండు రోజుల క్రితం చెప్పాడు. ఆ స్థలం ఆవరణంలో నగరపాలక సంస్థ వాటర్‌ట్యాంకు, సచివాలయం ఉంది. మంగళవారం ఉదయం అక్కడ తవ్వి బొడ్రాయి లాంటి విగ్రహాన్ని వెలికితీశారు. వెంటనే స్థానికులతో కలిసి పూజలు ఆరంభించారు. విషయం తెలుసుకున్న టీపీఓ శిరీష సిబ్బందితో అక్కడికెళ్లారు. త్రీటౌన్ పోలీసులు చేరుకున్నారు. వారు అంజిని విచారించగా తనకేమీ తెలియదని చెప్పినట్లు సమాచారం. దీంతో మిగిలిన వారు మెల్లగా జారుకున్నట్లు తెలిసింది. అనంతరం అధికారులు ఆ విగ్రహాన్ని ఇందిరానగర్‌లోని కాలువ పక్కన అయ్యప్ప స్వామి గుడి ఆవరణంలో ఉంచారు. ఈ విషయంపై స్థానికులు కమిషనర్‌ను కలవడానికి కార్యాలయం వద్దకు వెళ్లారు. ఆయన లేకపోవడంతో మేయర్ మహమ్మద్ వసీం వద్దకు వెళ్లారు. విగ్రహాన్ని అధికారులు ఎలా తీసుకెళ్తారని, తమ మనోభావాలు దెబ్బతిన్నా యని పేర్కొన్నారు. విగ్రహం అప్పగించాలని డిమాండ్ చేశారు.

సోషల్ ఫారెస్ట్ డీఎఫ్ఓ రిలీవ్

అనంతపురం న్యూటౌన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): సోషల్ ఫారెస్ట్ డీఎఫ్ఓ చంద్రశేఖర్ బదిలీ అయిన విషయం తెలిసిందే. అందులో బాగంగా మంగళవారం ఆయన ఇక్కడ రిలీవ్ అయ్యారు. ఇన్‌చార్జ్ బాధ్యతలు టెరిటోరియల్ డీఎఫ్ఓ విఘ్నేష్‌కు అప్పగించారు.

ఉపాధి కూలీలకు తక్షణమే బిల్లులు చెల్లించాలి

● సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

గార్లదిన్నె, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కూలీలకు తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం మండలంలోని జంబులదిన్నెలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

'పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి'

అనంతపురం అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి) : పీఎం విశ్వకర్మ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వెంకటేష్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం టీఎన్‌టీయూసీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు.

ఉరుసు మహోత్సవాలకు తరలిరండి

అనంతపురం కల్చరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని గోనిపేట రోడ్డువద్ద హజరత్ షేక్ సయ్యద్ షా మహమ్మద్ ఖ్రముద్దీన్ అలీ దర్గాలో ఏప్రిల్ 6వ తేదీన నిర్వహించనున్న ఉరుసు మహోత్సవానికి కులమతాలకు అతీతంగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ప్రభుత్వ ఖాజీ అబ్దుల్ మజీద్, ఐఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు మహబూబ్‌బాషాలు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం పాతూరులోని పాపాస మకాన్ వద్ద ఉరుసు ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు.

ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించిన డీఎస్పీ

నార్పల, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ కౌలుట్లయ్య మంగళవారం మొయిన్‌రోడ్డు, సంత మార్కెట్‌లో రోడ్డుకు అడ్డుగా పెట్టిన ద్విచక్రవాహనా లు, తోపుడుబండ్లను తొలగింపజేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా సహకరించాలని దుకాణాదారులకు సూచించారు.

ఎస్సీఆర్టీ డైరెక్టర్‌కు ఎంఈఓ-2 సంఘం నేతల వినతి

అనంతపురం విద్య, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): స్టేట్ ఎడ్యుకేషన్ అసెస్మెంట్ సర్వే (సీస్) సొమ్మును వెంటనే జమ చేయాలని విజయవాడలోని ఎస్సీఆర్టీ డైరెక్టర్ వెంకట క్రిష్ణారెడ్డి, సమగ్ర శిక్ష ఏఎస్పీడీ రవీంద్రారెడ్డి, స్టేట్ ఏఎంఓ నాగేశ్వర్‌రావును ఏపీ ఎంఈఓ- 2 సంఘం నాయకులు కోరారు. నాయకులు రామచంద్ర, గురుప్ర సాద్, ఓబుళపతి మంగళవారం రాష్ట్ర అధికారులను వేర్వేరుగా కలిశారు. ఈ ఫైనాన్షియల్ ఇయర్ చివర్లో సీస్ అమౌంట్ విడుదల చేయాలని కోరారు.

టెండరు పూర్తయినా పనులు ప్రారంభించరా..?

● ఇంజనీర్లపై కమిషనర్ ఆగ్రహం

అనంతపురం క్రైం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): టెండరు పూర్తయినా పనులు ఎందుకు మొదలు పెట్టలేదని నగర కమిషనర్ బాలస్వామి ఇంజనీర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ మంగళవారం సాయి నగర్ ఐదు, ఆరు, ఏడో క్రాస్‌లలోని రోడ్లను పరిశీలించారు. రోడ్డు వర్క్‌లకు సంబంధించి టెండరుపై ఆరాతీశారు. వెంటనే కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు మొదలు పెట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. అంతకుముందు కమిషనర్ నగరంలోని రామ్‌నగర్, విద్యారణ్యనగర్, కొవ్వూరునగర్, లక్ష్మీనగర్, నీలం సంజీవరెడ్డి బంగ్లా ఎదుట, ప్రధాన రహదారులలో చెత్తకుప్పలను కార్మికులను రప్పించి ఎత్తివేయించారు.

ఒకేసారి పన్ను చెల్లిస్తే 50శాతం రాయితీ: కమిషనర్

అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను (బకాయి పడిన మొత్తం పన్ను ఒకేసారి)ఈనెలాఖరులోపు చెల్లించిన వారికి వడ్డీపై 50శాతం రాయితీ వర్తిస్తుందని నగర కమిషనర్ బాలస్వామి తెలిపారు. ఈ పన్నులు చెల్లించడానికి వేణుగోపాల్‌నగర్ లోని 5వ సచివాలయం, పాతూరులోని 17వ సచివాలయం, రామ్‌నగర్‌లోని 54వ సచివాలయం, శ్రీనగర్ కాలనీలోని 52వ సచివాలయం, రెండోరోడ్డులోని స్టడీ పార్క్ పక్కనున్న 64వ సచివాలయంలో కౌంటర్లు ఏర్పాటు చేశారన్నారు. సెలవు రోజుల్లోనూ ఈ సౌకర్యం ఉంటుందన్నారు.

పేకాడుతున్న ఆరుగురి అరెస్ట్

నగరంలో పేకాడుతున్న ఆరుగురిని వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నగరంలోని గుత్తి రోడ్డులోని మేడా పెట్రోల్‌బంక్ సమీపంలో పేకాడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.18,770 స్వాధీనం చేసుకున్నారు.

చైన్ స్నాచింగ్

అనంతపురం రూరల్ మండలం కాటిగానికాల్వకు చెందిన బేబీ అనే మహిళ తన కుమారుడితో కలిసి మంగవారం స్కూటీలో వెళ్తోంది. వడ్డుపల్లి సమీపంలో ఎస్‌జేఆర్ స్కూల్ వద్ద గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైక్‌లో వచ్చారు. ఆమెతో ఏదో మాట్లాడే ప్రయత్నం చేసి ఆమె మెడలోని రెండు తులాల బంగారు గొలుసు లాక్కెళ్లారు. దీంతో బాధితురాలు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సంక్షిప్త వార్తలు

సుంకులమ్మదేవి అర్చకుడి మృతి


జగన్నాథ్ (ఫైల్)

విడపనకల్లు, మార్చి 25(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని సుంకులమ్మ ఆలయ అర్చకుడు పూజారి జగన్నాథ్(45) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. వారం రోజుల క్రితం గుండెపోటు రావటంతో అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో స్టంట్ వేయించారు. ఆరోగ్యం కుదుట పడటంతో విడపనకల్లుకు తీసుకు వచ్చారు. మంగళవారం ఉదయం మరోసారి గుండె పోటు వచ్చిందని, ఆసుపత్రికి తరలించేలోపు మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. జగన్నాథ్ మృతి విషయం తెలుసుకుని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆధ్వర్యంలోనే జిల్లా నలుమూల నుంచి భక్తులతో విరాళాలు సేకరించి నూతన రథాన్ని చేయించారు. ఒక్కరూపాయి కూడా తీసుకోకుండా బోరు పాయింట్లు చూపించేవారని రైతులు తెలిపారు. ఆయన అవివాహితుడని, జీవితమంతా అమ్మవారి సేవకే అంకితం చేశారని భక్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

బెళుగుప్ప, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓ గ్రామంలో బాలిక అదృశ్యంపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివ తెలిపారు. రెండు రోజుల నుంచి కనిపించకపోవడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నామన్నారు. శీర్పి గ్రామానికి చెందిన యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారని తెలిపారు.

రైతులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే

● బందోబస్తు నడుమ పంటలను పరిశీలించిన వైసీపీ నేతలు ● 30మంది పోలీసులతో పహారా


ఎల్లుట్లలో రైతును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న పెద్దారెడ్డి,శైలజానాథ్

పుట్లూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మండలంలోని ఎల్లుట్ల, జంగంరెడ్డిపేట, మడ్డిపల్లి, కుమ్మనమల, రంగమనాయునిపల్లి గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న అరటి, బొప్పాయి, మొక్కజొన్న పంటలను మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నష్టపోయిన రైతుల జాబితాను త్వరగా అందించాలని ఆదేశించారని తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా నష్టపోయిన ప్రతి రైతు పేరు జాబితాలో చేర్చాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు బాలరంగయ్య, సుదర్శన్‌నాయుడు, చవ్వా కులశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులునాయుడు, జీసీబాబు, శివశంకర్‌రెడ్డి, గోవర్ధన్‌రాజు, వేణు రామచంద్రారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, నగేష్, రామాంజనేయులు ఉన్నారు.

బందోబస్తు మధ్య వైసీపీ నేతలు

పుట్లూరు మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించేందుకు వచ్చిన మాజీ మంత్రి, వైసీపీ నేత శైలజానాథ్, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిలకు పోలీసులు పహారా కాశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు సుమారు 30 మందితో బందోబస్తు ఏర్పాటుచేశారు. వైసీపీ నేతల కాన్వాయ్ వెంట మూడు పోలీసు జీపులు, ఒక బస్సు వెళ్లాయి. పుట్లూరు, యల్లనూరు, నార్పల ఎస్ఐలతోపాటు పోలీసులు, స్పెషల్‌పార్టీ సిబ్బంది ఉన్నారు. వైసీపీ నేతలు మడ్డిపల్లి దగ్గర తోటలను పరిశీలించి వారి కాన్వాయ్ రోడ్డుపైక్కి ఎక్కిన వెంటనే అటువైపు నుంచి పుట్లూరుకు వస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కాన్వాయ్ ఎదురు పడింది. దీంతో ఒక్కసారిగా పోలీసులు అప్రమత్తమయ్యారు. పెద్దారెడ్డి కాన్వాయ్‌ను ఆపివేసి ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కాన్వాయ్‌ను పుట్లూరు వైపుగా పంపించారు. ఎల్లుట్ల, జంగంరెడ్డిపేట, మడ్డిపల్లి, రంగరాజుకుంట తదితర గ్రామాల్లో వైసీపీ నేతలు పర్యటించి బాధిత రైతులను పరామర్శించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పరిహారం అందించాలని డిమాండ్‌చేశారు.

● యల్లనూరు : అకాల వర్షానికి దెబ్బతిన్న అరటి తోటలను మంగళవారం వైసీపీ నాయకులు సాకే శైలజానాథ్, పెద్దారెడ్డి పరిశీలించారు. కూచివారిపల్లి, దంతలపల్లి, గొడ్డుమర్రి, నీర్జాంపల్లి గ్రామాల్లో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న అరటిగెలలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని కోరారు. వీరివెంట వైసీపీ నాయకులు వెంకటేష్‌నాయుడు, కిరణ్‌కుమార్, రవికుమార్ ఉన్నారు.

భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి: విప్ కాలవ


అధికారులతో సమీక్షిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): వందలాది మంది రైతుల భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబుతో పాటు ఐదు మండలాల తహసీల్దార్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల్లో యంత్రాంగంపై నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు. అందువల్లనే ఎన్నో ఏళ్లుగా నానుతున్న భూవివాదాలు ఇప్పుడు పరిష్కారం కావాలని వారు కోరుకుంటున్నారన్నారు. ఇటీవల కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదికలో వచ్చిన అర్జీలపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజాదర్బార్ పేరుతో తాను నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో అందిన ఫిర్యాదులపై చర్యల నివేదికలను తనకు ఎప్పటికపుడు తెలియజేయాలని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గుమ్మఘట్టలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తెలిపారు.

ఉత్సాహంగా మహిళల ఆటల పోటీలు


జెండా ఊపి పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఉగాది పండుగను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం మహిళలకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి పచ్చ జెండాను ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సెల్‌ఫోన్‌కు అలవాటుపడ్డ ప్రస్తుత తరుణంలో మహిళలకు ఉగాది పండుగను పురస్కరించుకొని ఇలాంటి ఆటలపోటీలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం తాడులాగుడు పోటీలు, కుర్చీలాట, పరిగెత్తుతూ సూదిలో దారం ఎక్కించడం, స్పూన్‌తో నిమ్మకాయను కిందపడకుండా తీసుకువెళ్లడం లాంటి పోటీలను నిర్వహించారు. పోటీలను ఎమ్మెల్యే తల్లి జేసీ ఉమారెడ్డి తిలకించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి 30న బహుమతులను జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఇవ్వనున్నారు. కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు

జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో స్థానిక జేసీ పార్కులో ఈనెల 30న ఉగాది సంబరాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల మహిళలు, పురుషులకు దుంపుడు గుండ్లు, ఇరుసు ఎత్తు, గుండ్లు ఎత్తు, ఇసుక బస్తాలు ఎత్తు పోటీలు నిర్వహిస్తారు. మొదటి బహుమతి రూ.25వేలు, రెండో బహుమతి రూ.20వేలు, మూడో బహుమతి రూ.15వేలు ఇవ్వనున్నారు. మరిన్ని వివరాలకు 7998799499, 9291281426 నెంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

దట్టమైన అడవికి నిప్పు

విడపనకల్లు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంచనహాలు గ్రామానికి చివరన దట్టమయిన అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. గ్రామస్థులు గంతకల్లు అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గ్రామంలోని రైతులు అందరూ ఊరి చివరలో పశువులకు గడ్డిని వాములుగా వేసుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకురావటంతో గడ్డి వాములకు ఎలాంటి ప్రమాదం జరగ లేదు.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు: ఎమ్మెల్యే

పుట్లూరు, మార్చి25(ఆంధ్రజ్యోతి): వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ రాఘవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పంచాయతీలో స్థానిక ప్రజాప్రతినిధుల గ్రాంటు నుంచి 50శాతం మేర తాగునీటికోసమే వినియోగించాలని సూచించారు. ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతులను తప్పనిసరిగా పరిహారం చెల్లించి ఆదుకుంటామని తెలిపారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు అధికారులు జవాబుదారీగా ఉండాలన్నారు. రైతులకు దరఖాస్తు చేసుకున్న వెంటనే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు త్వరగా ఇచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

మిల్లు కార్మికుల బకాయిలు చెల్లించండి

గుంతకల్లు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): సుప్రీం ఆదేశాల మేరకు ఏసీఎస్ మిల్లు కార్మికులకు రూ. 5.35 కోట్ల వీఆర్‌ఎస్ బకాయిలను చెల్లించాలని గుంతకల్లు మిల్లు కార్మిక పోరాట సంఘ అధ్యక్షుడు టీసీ నారాయణరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టుకు తాము పెట్టుకున్న విన్నపంపై మిల్లు కార్మికుల బకాయిల చెల్లింపునకు సంబంధించి చర్యలు తీసుకోవాలంటూ ఏపీ హైకోర్టుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ప్రభుత్వం మిల్లును తెరిపించి స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని ఉపాధ్యక్షుడు జి. మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి టి. వీరన్న, మహబూబ్, కోశాధికారి ఆదిశేషు, కమిటీ సభ్యులు నాగన్న, రామదాసు, చెన్నారెడ్డి, చిన్నమునయ్య, అబ్దుల్ సత్తార్ విన్నవించారు.

వ్యక్తిపై కేసు నమోదు

తాడిపత్రి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని యర్రగుంటపల్లికి చెందిన ఆటోడ్రైవర్ బ్రహ్మయ్యపై మంగళవారం కేసు నమోదుచేసినట్లు రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. మద్యం మత్తులో బ్రహ్మయ్య మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, యర్రగుంటపల్లి సర్పంచు యుగంధర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో యుగంధర్ ఫిర్యాదు మేరకు బ్రహ్మయ్యపై కేసు నమోదుచేసినట్లు సీఐ తెలిపారు.

బాలికల సంరక్షణ అందరి బాధ్యత

పామిడి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): బాలికల సంరక్షణ అందరి బాధ్యత అని గుత్తి 6వ అదనపు కోర్టు న్యాయాధికారి శ్రీహరి పేర్కొన్నారు. మంగళవారం పామిడి పట్టణంలోని కేజీబీవీ విద్యాలయంలో బాలిక సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాలికల ప్రాధాన్యం, సంరక్షణ బాధ్యతలపై కుటుంబాలు, సమాజంలోని అన్ని వర్గాలు అవగాహన కలిగి ఉండి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఇందుకు సంబంధిత ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు చొరవ చూపాలన్నారు. పాఠశాలలో బాలికల హక్కులు, సంక్షేమం, బాల్య వివాహాలు నిషేధం, బాలకార్మికుల నిర్మూలన, మానవ అక్రమ రవాణా అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ సౌభాగ్య పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయాధికారి శ్రీహరి

కనకదాస విగ్రహ ప్రతిష్ఠకు ఎమ్మెల్యేకి ఆహ్వానం


ఎమ్మెల్యేను కలిసిన కురుబ సంఘం నాయకులు

కళ్యాణదుర్గం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కంబదూరు రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న కనకదాసు విగ్రహ ప్రతిష్ఠకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును కురుబ సంఘం నాయకులు ఆహ్వానించారు. పట్టణంలోని ప్రజావేదికలో కురుబ సంఘం నాయకులు ఎమ్మెల్యేను మంగళవారం కలిశారు. ఎమ్మెల్యే సొంత డబ్బులు రూ. 10 లక్షలకు పైగా ఖర్చు చేసి కనకదాసు విగ్రహాన్ని తయారు చేయిస్తున్నారు. అందుకోసం రాష్ట్ర, జిల్లా కురుబ సంఘం నాయకులు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వానించారు.

నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రజావేదిక వద్ద ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో మైనార్టీలకు బుధవారం ఇఫ్తార్ విందును ఇస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం

బెళుగుప్ప, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం సాధ్యమవుతుందని దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీయం పవన్ కల్యాణ్, మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల పోరాటం చేశామని, సీఎం వర్గీకరణ సమస్య పరిష్కరించారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, కంచిరాముడు, తిప్పేస్వామి, రామాంజనేయులు, నారాయణ, పర్వతప్ప పాల్గొన్నారు.

నేడు ఫిర్యాదులు స్వీకరించనున్న ఎమ్మెల్యే

గుంతకల్లు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని సమస్యలపై ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బుధవారం నిర్వహించనున్న గ్రీవెన్స్‌కు ప్రజలు, కార్యకర్తలు తరలి రావాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ పట్టణంలోని పరిటాల శ్రీరాములు కల్యాణ మండపంలో గ్రీవెన్స్‌ను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకూ ప్రజల నుంచి వినతులను ఎమ్మెల్యే ఆలకించి పరిష్కారానికి కృషిచేస్తారన్నారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకూ కార్యకర్తలతో భేటీ అవుతారన్నారు. ప్రతి బుధవారం కార్యక్రమం ఉంటుందని, గుత్తి, పామిడి మండలాల్లో కూడా నిర్వహిస్తారన్నారు. సమావేశంలో నాయకులు పాల మల్లికార్జున, మత్రు నాయక్, గుజరీ మహమ్మద్ ఖాజా, ఫజులు, కల్యాణ్ పాల్గొన్నారు.

భార్యపై భర్త దాడి

ఉరవకొండ, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రాంపురం గ్రామంలో భార్యపై భర్త దాడి చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. సీఐ మహానంది తెలిపిన మేరకు.. మాధవి, ఎర్రిస్వామి దంపతులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. భార్య మాధవి పనులు ముగించుకుని ఇంటికి రాగా ఇద్దరు గొడవ పడ్డారు. దీంతో భర్త భార్యపై గొడ్డలితో దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన ఆమెను వైద్యం కోసం అనంతపురం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెక్‌డ్యాం పూడ్చడానికి యత్నం.. అడ్డుకున్నరైతులు

కూడేరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మరుట్ల 2వ కాలనీ సమీపంలోని కొక్కర చెన్నమ్మ దేవత గుడి వద్ద చెక్ డ్యాంను మట్టితో పూడ్చడానికి ఓ వ్యక్తి ప్రయత్నించడంతో మంగళవారం రైతులు అడ్డుకున్నారు. చెక్‌డ్యాంను పూర్తిగా పూడ్చివేయడానికి అవసరమైన మట్టిని నిల్వ చేయడంతో రైతులు అడ్డుకొని ఎంపీడీఓ, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ రాజు చెక్‌డ్యాం పూడ్చితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో సమస్య సద్దుమణిగింది.

కోరం లేక మండల సమావేశం వాయిదా

కంబదూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశాన్ని కోరం లేక వాయిదా వేస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీవో గూడెన్న తెలిపారు. అధికారులు హాజరైనప్పటికీ.. 15 మంది సభ్యుల్లో ఒక్కరు కూడా హాజరు కాలేదు. దీంతో సమావేశమంతా ఖాళీ కుర్చీలతో బోసిపోయింది. ఈనెల 27న ఎంపీపీ ఎన్నికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలయింది. ఈ నేపథ్యంలో ఎంపీటీసీ సభ్యులందరూ విహార యాత్రలో ఉన్నట్లు తెలిసింది.

మాజీ ఎంపీపీ కోనాకు జేసీపీఆర్ పరామర్శ

గుత్తి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలో వైసీపీ నేత, మాజీ ఎంపీపీ కోనామురళీధర్‌రెడ్డిని మంగళవారం తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డిని పరామర్శించారు. మద్యం సిండికేట్ విషయంలో సోమవారం ఓ హోటల్‌లో సమావేశం ఏర్పాటు చేసుకున్న సిండికేటుదారులు ఆర్థిక లావాదేవీల విషయంలో పరస్పరం ఘర్షణకు పాల్పడ్డారు. అనంతరం రాత్రి వైసీపీ నేత కోనా మురళీధర్ ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడులు నిర్వహించారు. విషయం తెలుసుకున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి కోనా మురళీధర్ ఇంటికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వ్యాపార లావాదేవీల విషయంలో వ్యక్తిగతంగా దాడులకు పాల్పడడం సహించబోనని హెచ్చరించారు. ఇంటిపై దాడులకు పాల్పడిన వ్యతిరేక వర్గీయులకు ఆయన ఫోన్ చేసి వార్నింగ్ ఇచ్చారు. దాడులకు పాల్పడి వారు కచ్చితంగా కోనా మురళీధర్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆందోళనకు గురి కావద్దని కోనాకు ధైర్యం ఇచ్చారు. పలువురు వైసీపీ నేతలు ఆయన ను పరామర్శించారు. కోనామురళీ తన న్యాయవాది ద్వారా తన ఇంటిపై దాడికి పాల్పడివారిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.


కోనా మురళీని పరామర్శిస్తున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రికి ఫయాజ్‌బాషా.. వెనక్కి పంపిన పోలీసులు

తాడిపత్రి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చిన్నబజారులో ఈ నెల 21న జరిగిన ఘర్షణ నేపథ్యంలో వైసీపీ కౌన్సిలర్ ఫయాజ్‌బాషాను అనంతపురం తరలించిన విషయం విదితమే. రంజాన్ పండుగ పురస్కరించుకొని ఫయాజ్‌బాషా మంగళవారం తాడిపత్రికి వచ్చారు. ఇంటికి సమీపంలోనే బందోబస్తుగా ఉన్న పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా రంజాన్ పండుగ వరకు తాడిపత్రికి రాకూడదని పోలీసులు ఆయనకు సూచించారు. కొద్దిసేపటికి పోలీసుల అభ్యర్థన మేరకు ఫయాజ్‌బాషా తిరిగి అనంతపురం బయలుదేరి వెళ్లిపోయారు.

నవోదయ ఫలితాల్లో యాడికి విద్యార్థుల ప్రతిభ

యాడికి, మార్చి25(ఆంధ్రజ్యోతి): ఆరోతరగతిలో ప్రవేశానికి నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలో యాడికి విద్యార్థులు ప్రతిభచూపారు. నవోదయ స్కూళ్లల్లో ప్రవేశానికి అర్హత పొందారు. యాడికిలోని వివేకానంద హైస్కూల్ విద్యార్థిని సౌమ్య, సాయితేజ స్కూల్ విద్యార్థిని చెన్నా లిఖిత నవోదయ సీట్లు సాధించినట్లు ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు రంగారెడ్డి, సుధాకర్ తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

గుర్తుతెలియని వాహనం ఢీ : ఇద్దరికి గాయాలు

తాడిపత్రి, మార్చి25(ఆంధ్రజ్యోతి): మండలంలోని రావివెంకటాంపల్లి సమీపంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో రాజకుళ్లాయప్ప, ధనలక్ష్మి దంపతులు గాయపడ్డారని రూరల్ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన మేరకు.. పట్టణానికి చెందిన రాజకుళ్లాయప్ప, ధనలక్ష్మి రావివెంకటాంపల్లి నుంచి ద్విచక్రవాహనంలో తిరిగి వస్తుండగా.. రోడ్డుమీదకు వస్తున్న సమయంలో ఎదురుగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరు కిందపడి గాయపడ్డారు. చికిత్స నిమిత్తం ఇద్దరిని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ధనలక్ష్మి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

హుండీ ఆదాయం లెక్కింపు

రాయదుర్గంరూరల్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 74 ఉడేగోళం వద్ద వెలసిన మద్దానేశ్వరస్వామి దే వాలయంలో హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు గ్రూపు దేవాలయ కార్యదర్శి నరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మద్దానేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బసవరాజు ఆధ్వర్యంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. హుండీ ఆదాయం రూ. 1,15,330 లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

డి.హీరేహాళ్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం సమీపంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. కర్ణాటక బొమ్మదర్పల్లికి చెందిన సురేష్, టిప్పుసుల్తాన్, రఫీక్, ప్రతిక్ వివిధ ప్రాంతాల నుంచి పోగు చేసిన రేషన్‌బియ్యాన్ని కర్ణాటక చెళ్లకెర, చిత్రదుర్గ ప్రాంతాలకు తరలించేందుకు బొలెరో వాహనంలో లోడు చేసుకొని మండల కేంద్రంలోని హైవే మీదుగా మంగళవారం తెల్లవారుజామున బయలుదేరారు. వెళుతున్న సమయంలో మండల కేంద్రం సమీపంలో ఉన్న కుంటు మారమ్మ ఆలయం వద్ద విజిలెన్స్ అధికారులు వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. వాహనంలో రేషన్‌బియ్యం ఉన్నట్లు గుర్తించారు. అందులో 65 ప్యాకెట్ల రేషన్‌బియ్యాన్ని గుర్తించారు. వాహనాన్ని సీజ్ చేసి ఆ నలుగురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

బైక్ చోరీ

గుత్తి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోటవీధిలో నివాసముంటున్న ఆదినారాయణ ద్విచక్రవాహనం చోరీకి గురయింది. ఈమేరకు బాధితుడు పోలీసుకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆదినారాయణ తన ఇంటి సమీపంలో రాగిచెట్టు కట్ట వద్ద హోండా షైన్‌ను నిలిపి ఉండగా గుర్తుతెలియని దుండుగులు సోమవారం రాత్రి ఎత్తుకెళ్లారన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

తూకాల్లో తేడా వస్తే చర్యలు

యాడికి, మార్చి25(ఆంధ్రజ్యోతి): కిరాణా దుకాణాల్లో తూకాల్లో తేడాలు ఉన్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవని తూనికలు, కొలతలు శాఖ అధికారి వైజీ శంకర్ పలువురు దుకాణాదారులను హెచ్చరించారు. మంగళవారం యాడికిలో పలు దుకాణాల్లో వేయింగ్ మిషన్లను తనిఖీచేశారు. తూనికలు కొలతలుశాఖ అధికారులచే సీల్ వేయించుకున్నారా లేదా అని పరిశీలించారు. అనంతరం వ్యాపారులతో ఆయన మాట్లాడుతూ దుకాణదారులు వేయింగ్ మిషన్లకు ప్రభుత్వం ఇచ్చే ఆమోదించిన సీల్ తప్పనిసరిగా వేయించుకోవాలని తెలిపారు. వినియోగదారులకు అందించే వస్తువుల తూకాల్లో తేడాలు ఉన్నట్లు ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు తనిఖీకి వ స్తున్నారంటే దుకాణదారులు తమ దుకాణాలకు తాళాలు వేసుకొని వెళ్లిపోతున్నారని ఇది మంచి పద్ధతి కాదని తెలిపారు.